నగరంలో 2 ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు

హైదరాబాద్, జూన్ 11
ఆల్కోలైడ్లు, హెపారిన్, పెప్టోన్ డెక్స్ట్రోస్ ఇంజక్షన్ల నుత్పత్తి చేయుటకు ఒక హైదరాబాద్ సంస్థకు లైసెన్సు లభించింది. పంచదార పరిశ్రమ కవసరమగు యంత్ర సామగ్రిని, పంపులను, ఇతర పరికరాల నుత్పత్తి చేయుటకు మరో లైసెన్సును భారతప్రభుత్వం మంజూరు చేసింది. కాండూరులో సిమెంటు ఫ్యాక్టరీ యేర్పాటుకు అనుమతి లభించలేదు.

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

వెడికినా, లోమిశలు లొలగినా-విరిగినా తిరుగులేని
సుప్రసిద్ధ పుత్తూరు వైద్యం!
విదేశీయ వైద్య ప్రవీణుల పొగడతలు గొన్న
మద్రాసు ప్రభుత్వ ఇండియన్ మెడికల్ ఆస్పత్రిలోని ఆర్థోపెడిక్ విభాగంలో ఆనరరీ సర్జన్‌గా పనిచేసిన
ఆర్. చంగల్ రాజును
రూం నెం. 20, న్యూ షాజీమహల్ హోటల్,
సంప్రదించండి: సుల్తాన్‌బజార్, హైదరాబాద్.
(Excellent)

సంపుటి 15 సంచిక 153 *** హైదరాబాద్ మంగళవారం 12.6.1962 *** 4 పేజీలు 7 నయాపైసలు

ప్రభుత్వ ఆర్థిక విధానాలపై లోకసభలో విమర్శ

ధరలు నిలకడగా లేవని సభ్యులవాదన

విదేశ మారక ద్రవ్య పరిస్థితిని మెరుగుపరచడానికి దిగుమతులపై నిబంధాలు అవసరం

న్యూఢిల్లీ, జూన్ 11

ధరల పెరుగుదల, విదేశ మారక ద్రవ్యము నిలువలు తగ్గిపోతూ ఉండడం, గుత్త విధానాలు ఆర్థికరంగములో పెరగడం లాంటి అంశాలపై ప్రభుత్వ ఆర్థిక విధానాలను నేడు లోకసభలో సభ్యులు తీవ్రముగా విమర్శించారు. ఈరోజు ఆర్థిక మంత్రాంగ బడ్జెటు పద్దులపై అసంపూర్తి చర్చ జరిగింది.

ధరలు నిలకడగా ఉన్నవని పెరుగుదల నరికట్టబడిందని ప్రభుత్వ చేసిన వాదన సరిగా లేదని ప్రభాత్ కార్ (కమ్యూ) ఎన్. ఎమ్. బెనర్జీ (ఇం) విమర్శించారు.

ఎస్. ఎన్. ద్వివేది (పి. ఎస్. పి) కార్మికులకు వేతనాలు పెరిగినా అంతకు ఇమ్మడి ధరలు పెరిగి ఆ ప్రయోజనాల హరించి వేశాయని అన్నారు. కె హన్మంతయ్య (కాం) ధరలను వకేమారు తగ్గించడం సాధ్యం కాదని తెలిపారు. విదేశ మారక ద్రవ్యాన్ని గూర్చి ప్రతిపక్ష సభ్యుల విమర్శలు అతిగా ఉన్నాయని దేశాభివృద్ధి స్థితి తోపాటు విదేశ మారక ద్రవ్య స్థితి గూడా మెరుగు కాగలదని శ్రీ హన్మంతయ్య సూచించారు.

కొందరు సభ్యులు విదేశ మారక ద్రవ్యం నిలువల తగ్గుదలకు ప్రభుత్వపు ప్రస్తుత దిగుమతి విధానమే కారణమన్నారు. ఈమధ్య దిగుమతులపై ప్రభుత్వము విధించిన నిర్బంధాలు ఆహ్వానిస్తూ విలాస వస్తువుల దిగుమతిని ఇంకా కోతలు పెట్టాలన్నారు కమ్యూనిస్టు సభ్యుడొకరు బ్యాంకుల జాతీయీకరణవల్ల చాలా సమస్యలు పరిష్కారము కాగలవన్నారు.

ఉత్తరప్రదేశ్ తూర్పు భాగములో ప్రజల దారిద్ర్య పరిస్థితిని విశ్వనాథ సింగ్ గవర్నరు (కాం) వర్ణించి చెప్పాడు.

జపాన్ జాతీయాదాయం

టోకియో, జూన్ 11

జపాన్ జాతీయాదాయం గత సంవత్సరం 21.5 శాతము పెరిగింది. యుద్ధానంతరం జాతీయాదాయం గరిష్ఠవృద్ధిమాణాన్ని అందుకొన్నది ఈ సంవత్సరంలోనే-

జూన్ 17న సంజీవయ్యకు స్వాగత సన్నాహాలు

హైదరాబాదు, జూన్ 11

హైదరాబాదు, సికిందరాబాదు నగరాలకు చెందిన సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య, రాజకీయ సంస్థలు నూటికిపైగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య యీ నెల 17 న యిచటికి రాగానే సమష్టిగా సత్కరించుటకు ఒక బహిరంగసమావేశము యేర్పాటు చేయబడుచున్నది. పౌర సన్మానము గూడా యేర్పాటు చేయబడును.

శ్రీ సంజీవయ్య యిచటికి రాగానే బేగంపేట విమానాశ్రయములో ఘనమైన స్వాగతమిచ్చి అచటి నుండి పైకిళ్ళ ఊరేగింపులో సమావేశ స్థలియగు ప్రకాశగిర్జీకోటకు తీసుకవెళ్ళేందుకు భారతీయ దళిత జాతి తెలంగాణాశాఖ కార్యకర్తలు జరుపుచున్నది. కోఠీదగ్గర బహిరంగ సమావేశములో ఉపన్యసించుటకు శ్రీ సంజీవయ్య అంగీకరించారని దళిత జాతి తెలంగాణ శాఖాధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తి తెలియజేశారు.

పశ్చిమ ఇరియన్‌కు డచ్ సైనికులు

హోలెండియా, జూన్ 11

ఇండోనీషియా పారాట్రూప్ సైనికులతో పోరాడటానికి పశ్చిమ ఇరియన్‌కు 800 డచ్ సైనికులు సంపబడినారు. ఈ సైనికులు 9177 టన్నుల డచ్ వౌకవాటర్ మన్‌లో తేలినారు.

ఉత్తమ పంచాయత్‌లు

హైదరాబాద్, జూన్ 11

కృష్ణాజిల్లాలోని మోటూరు నల్లగొండ జిల్లాలోని గుడిపల్లి పంచాయత్‌లు ఉత్తమ పంచాయత్‌లుగా నిర్ణయింపబడినవి. వీని ఒక్కొక్కదానికి రు. 15 వేల బహుమతి ఇవ్వబడుతుంది.

భారత భూభాగంలోకి నేపాలీ పోలీస్ ప్రవేశం

నిరోధింపవలెనని నేపాల్‌కు అభ్యర్థన

న్యూఢిల్లీ జూన్ 11

నేపాల్‌లో పోలీసుపార్టీలు తిరుగుబాటుదారుల వెన్నాడుటలో భారత భూభాగములోకి చొచ్చుకొని రావడాన్ని నిరోధించవలసిందిగా నేపాల్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వము దౌత్యస్థాయిలో కోరింది.

విదేశీ వ్యవహారాల ఉప మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నేడు లోకసభలో ప్రియగువ్రకు ఇచ్చిన సమాధానంలో తెలిపారు. నేపాల్ సైనిక పోలీసు మే 12వ తేదీన భారత భూభాగంలో ప్రవేశించిందని చెప్పారు వీరు.

చర్చలు విఫలిస్తే-

లావోస్ రంగంలో సీటో రాజ్యాల సేనలు జోక్యం కల్పించుకొనే అవకాశం

బాంకాక్, జూన్ 11

లావోస్‌లో యుద్ధం తిరిగి ప్రారంభింపబడేట్లయితే థాయిలాండ్‌లో నిలుపబడిన సీటో రాజ్యాల దళాలు యీ వారంలో లావోస్ సరిహద్దులలోకి నడుపబడగలవని తెలుస్తున్నది.

లావోస్ రాకుమారత్రయము చర్చలు ఫలించే ధోరణి కనిపించడము లేదు కాబట్టి తిరిగి యుద్ధమే ప్రజ్వరిల్లితే లావోస్ వ్యవహారంలో సీటో దళాలు జోక్యం కలిగించుకోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు అయితే ఈ వార్తలను రాజనీతిజ్ఞ వర్గాలేవీ ధ్రువపరచలేదు.

మరో రెండు మూడు రోజుల్లోనే లావోస్ సరిహద్దులలోకి చేరడానికి కొన్ని సేనా దళాలు సిద్ధమౌతున్నట్లు కొన్ని వార్తల ద్వారా తెలుస్తున్నది. లావోస్ పరిపాలనా కేంద్రం వియన్‌టైన్‌కు 40 మైళ్ళ దూరానమాత్రమే సరిహద్దులోని మెకాంగ్ నది సమీపాన ఉన్న ఉడోర్న్ స్థావరంవద్ద నిలిచిన అమెరికా నౌకాదళ సైనికులే ముందుగా లావోస్‌లో ప్రవేశిస్తారని అనుకుంటున్నారు ఈ దళాలకు అడవుల్లో పోరాడేందుకు టాంకుల్ని ఎదుర్కొనేందుకు తగిన స్తోమత ఉన్నదట. ఒక విమానవిభాగం కూడా వీరి అధీనంలో ఉంచబడిందట.

లావోస్‌లో మిశ్రమ ప్రభుత్వ నిర్మాణం

ప్లేన్ ఆఫ్ జార్స్, జూన్ 11

యుద్ధ సంతు ఖితమగు ఇండో చైనా రాజ్యము లావోసులో మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి ముగ్గురు రాకుమారులు ఒక అంగీకారానికి వచ్చారు.

సౌవన్నఫూమా ఈ మిశ్రమ ప్రభుత్వానికి వాయగత్వము వహిస్తాడు- ఆతను ప్రధానిగా యుద్ధ మంత్రిగా వుంటాడు-

ప్రిన్స్ బోనోం ప్రిన్స్‌సోఫానోవాంగ్‌తో సమావేశము జరిపిన మీదట శాము అంగీకారానికి వచ్చామని సౌవన్నఫూమా తెలిపాడు- రేపు ఒప్పందముపై సంతకాలు జరుగుతాయన్నాడు.

40 అడుగుల చెట్లను నాటే యంత్రం

లండన్, జూన్ 11

చక్కగా పెరిగిన 40 అడుగుల ఎత్తుచెట్లను-చెడిపోకుండా ఒక చోటు నుంచి జాగ్రత్తగా పెకలించి మరొక చోట నాటడానికి పనికివచ్చే యంత్రాన్ని బ్రిటన్‌లో పనిచేస్తున్నవి. పట్టణములను అలంకరించడానికి ముఖ్యంగా కొత్తగా గృహాలను నిర్మించిన ప్రాంతాలను అలంకరించడానికి బాగా ఉపయోగపడుతున్నవి. సివిక్ ట్రస్టు అధీనంలో ఇటువంటివి రెండు యంత్రాలున్నవి. లండన్‌లో వాటి సహాయంతో ఈ యేడు 1000 చెట్లను నాటవలెనని సంకల్పించినారు.

స్టానర్ పార్కులో ఇటీవల ఒక యంత్రంచేసే పనిని ప్రదర్శించినారు. రెండు పెద్దచెట్లను చెక్కుచెదరకుండా యంత్రం పెకలించినది. వాటిని లండన్‌లో నాటుతారు. ఈ యంత్రం పనిచేసే పద్ధతి: చెట్టు మొదలునుంచి 7 అడుగుల దూరంలో గుండ్రగా తవ్వుకుంటూపోయి పాతుకునిపోయి ఉండే వేళ్లను తెంచుతుంది మట్టిగడ్డతో సహా చెట్టు బరువు శీటన్నులదాకా వుంటుంది. మ్రానుకు దెబ్బతగలకుండా తీగచుడుతుంది యంత్రము

ఆతరువాత చెట్టును నిలువుగా పెకలించి వాహనాలపై ట్రెయిలర్లమీద పెడుతుంది యంత్రము. అంటే చెట్టుకు ఏమాత్రమూ చెడువుకలగదు. ఆతరువాత ఇంకొక చోటకు తీసుకుపోయి నాటుతారు.

ఎలక్ట్రానిక్ పరిశోధన ప్రయోగశాలలో ఖాళీలు

హైదరాబాద్, జూన్ 11

హైదరాబాద్ వద్దగల డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రిసెర్చి లేబొరేటరీలో 14 సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు, 10 జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు, 18 లేబొరేటరీ అసిస్టెంటు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. పూర్తి పేరు, చిరునామా, జన్మదిన తేదీ, జన్మస్థలం, విద్యార్హతలు ఇంకా ఇతర వివరాలతో కూడిన దరఖాస్తులను చెక్నికల్ స్టాఫ్ ఆఫీసరు డిఫెన్స్ ఎలక్ట్రానిక్సు రిసెర్చి లేబొరేటరీ- రక్షణ మంత్రిత్వశాఖ, రాజేంద్రనగర్ గుట్ట లైన్స్, హైదరాబాద్ 5, చిరునామాకు జూన్ 15 వ తేదీలోపుగా చేరేట్లు పంపాలి. ఇతర వివరాలకు చెక్నికల్ స్టాఫ్ ఆఫీసరుమంచి పొందవచ్చు.

ప్యాసింజరు రైలుతో బస్సుఢీకొని 25 గురి మృతి

జైపూర్‌కు 60 కిలో మీటర్లలో జరిగిన దుర్ఘటనలో పలితంగామరో 23గురికి గాయాలు

జైపూర్, జూన్ 11

ఇచటికి 60 కి లో మీటర్ల మేరలో పులేరా - సంభార్ సరస్సు మధ్య కాపలాదారు లేని లెవెల్ క్రాసింగ్ దగ్గర ప్యాసింజర్ రైలుతో ఒక బస్సు ఢీకొని బస్సులోని 25 గురు చనిపోయారని, 23గురు గాయపడ్డారని రైల్వే అధికారుల ద్వారా తెలిసింది.

ప్యాసింజర్ రైలు మార్వార్ నుండి రేవారికి వెళ్ళుచుండగా నేడు ఉదయము 11.25 గంటలకు పై దుర్ఘటన జరిగింది. రైలుప్రయాణీకులెవరూ ప్రమాదానికి గురికాలేదు.

ఇచటి వైద్యశాలనుండి, సంభార్ సరస్సు ఉప్పుశాఖ వైద్యాలయము నుండి తక్షణమే వైద్యసహాయము లభింప జేయబడింది. డాక్టర్లు, రైల్వే అధికారులతో పులేరా మరియు రాయిపూర్ నుండి ప్రమాద స్థలానికి రైళ్ళు వెళ్ళినవి.

రాయలసీమలో బకాయి వసూళ్లు

కలెక్టర్ల సమావేశంలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పరిశీలన

కర్నూలు, జూన్ 11

రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్న రాయలసీమ ప్రాంత జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని జరిపారు. శిస్తులు, ఋణాలబకాయల వసూళ్ళ ఉద్యమం గురించి ఈ సమావేశంలో సమీక్షించారు. రెవెన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ కె. ఎం. ఉన్నితన్ కూడా యీ కలెక్టర్ల సమావేశానికి హాజరయ్యారు.

తరువాత మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ బకాయల వసూళ్ళు సంతృప్తికరంగా జరుగుతున్నాయనీ వసూళ్ళకై బలవంతాన ఎట్టి చర్యలూ గైకొనబడడం లేదనీ కూడా చెప్పారు.

గత వారంలో, రాయలసీమ జిల్లాలలో వానలు బాగా పడినట్లు కలెక్టర్లు తెలిపారు.

రైలుప్రమాదంలో మూడేళ్ళ బాలిక మృతి

మిసోలా (మోటాన్), జూన్ 11

నిన్న యిక్కడ ఒక ప్యాసింజరు రైలుకు చెందిన 17 బోగీలు పట్టాలు తప్పిన ప్రమాదంలో మూడేళ్ళ బాలిక చనిపోయింది; 200 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో 65 మందికి ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నది.

డా॥ రామకృష్ణారావు యేకగ్రీవఎన్నిక తథ్యం

హైదరాబాద్, జూన్ 11

శ్రీ కె. వాడ గోపాలరెడ్డి లోకసభకు యెన్నుకోబడి రాజీనామా యిచ్చినకారణంగా రాజ్యసభకుఆంధ్ర ప్రదేశ్ శాసన సభనుండి ఖాళీగు ఉపయెన్నికకు ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బుర్గుల రామకృష్ణారావు ఒక్కరే నామినేషన్ పత్రాలను దాఖలుచేశారు. నామినేషన్ల దాఖలు చేయుటకు నేడే చివరితేది. జూన్ 18 నామినేషన్ల ఉపసంహరణకుచివరితేది. కనుక డా॥ రామకృష్ణారావు యేకగ్రీవ యెన్నిక ఆరోజు ప్రకటింప బడుతుంది.

రెండు ఆత్మహత్యలు

సికింద్రాబాదులో

హైదరాబాద్, జూన్ 11

శుభమైన దుస్తులు ధరించిన యువకుడొకడు సికింద్రాబాదులోని రైల్వే రిక్రియేషన్ క్లబ్ గ్రౌండు దగ్గర ఉన్న చెట్టుకు తాడుతో ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు నిన్న ఉదయము గుర్తించబడింది ఆత్మహత్యకు పాల్పడ్డ అతడెవరైనది అంతుపట్టలేదని, వాని పాదరక్షలు చెట్టు మొదట్లో ఉంచబడ్డాయని చెప్పబడు చున్నది. పోలీసులు పంచాయతీ జరిపి యువకుని శవాన్ని పరీక్ష నిమిత్తము ఆస్పత్రికి పంపినట్లు తెలుస్తున్నది.

సికింద్రాబాదు రెజిమెంటల్ బజారులో ఒంటరిగా నివసిస్తున్న శ్రీ ఎన్. నీలకంఠరావు అనే 45 యేండ్ల యువకుడు నిన్న పగలు 11 గంటలకు తన ఇంటిలో తాను ధరించిన గుడ్డలకు నిప్పు అంటించుకొని ఆత్మహత్య చేసుకొన్నాడని తెలుస్తున్నది. ఆత్మహత్యకు గురి అయిన ఇతడు పట్టభద్రుడని సెంట్రల్ రైల్వే ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రూఫ్ రీడర్‌గా పనిచేస్తున్నాడని తెలుస్తున్నది.

సింగరేణి కాలరీలలో బొగ్గు ఉత్పత్తి పెరుగుదల

హైదరాబాదు, జూన్ 11

సింగరేణి బొగ్గుగనులలో క్రిందటి నెలలో 2,41,648 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. నిరుడు ఇదేనెలలో 2,08,587 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడినది.

1962 మే ఆరు వాటికి సింగరేణి కాలరీలలో 1186175 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. క్రిందటియేడు ఇదే కాలంలో 1088822 టన్నుల బొగ్గు అత్యమైనది.

సరిహద్దు వివాద పరిష్కారానికి చైనాకు చేసిన ప్రతిపాదన

పూర్వ ప్రకటిత విధానానికి అనుగుణముగానే ఉన్నదని ప్రధాని నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 11

ఇండియా- చైనా సరిహద్దు వివాద పరిష్కారానికై ఒకరి దేశ పటాన్నిబట్టి రెండవవారు తమ సైన్యాల వెనక్కు ఉపసంహరించుకోవాలని తాము చేసిన ప్రతిపాదన భారతదేశము ప్రకటించిన విధానానికి అనుగుణముగానే ఉన్నదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

మన భూభాగము పై చైనా జరిపిన దురాక్రమణ ఖాళీచేయబడనంతవరకు చైనాతో సంప్రదింపులు జరిపేది లేదని ప్రధాని నెహ్రూ ఇంతకు క్రితం పలుమారులు ప్రకటించారని అలాంటప్పుడు ఉభయులు ఒకరి దేశపటాన్ని బట్టి మరొకరు సైన్యాల వెనక్కు ఉపసంహరించుకోవాలని కోరడము పూర్వ ప్రకటిత విధానానికి ఎంతవరకు అనుగుణముగా ఉన్నదని హెచ్. వి. కామాత్ ప్రశ్నించగా పై సమాధానాన్ని ఇచ్చారు నెహ్రూ. మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ మన దేశముపై చైనా సరిహద్దుగా దురాక్రమణ జరిపే అవకాశాలేవీ లేవన్నారు. ఈ మధ్య చైనా - భారత వ్యతిరేక ప్రచారాన్ని ఉధృతం చేయడం అది మనపై దాడికి సిద్ధమవుతున్నదనడానికి సూచనా? అని అడుగగా నే నా విధంగా తలపను ఇంతకన్నా అధికంగా చెప్పగలిగేది లేదన్నారు.

1959లో సైన్యాల ఉపసంహరణకు సంబంధించిన ఈ ప్రతిపాదనను తాము చేశామన్నారు నెహ్రూ. భారతదేశము ఎట్టి భూభాగాన్ని ఆక్రమించుకోలేదు కావున సంప్రదింపులకు భంగకరమైన పరిస్థితులే వీ లేవన్నారు.

విజయనగర్ హత్యకేసు

హైకోర్టులో చన్నయ్య పిటీషన్ విచారణ

హైదరాబాద్, జూన్ 11

విజయనగర్ హత్యకేసులో సికింద్రాబాద్ సెషన్స్ జడ్జిచే మరణదండన విధింపబడినసి-ఐ-డి-(రైల్వే-బ్రాంచి) ఇమేదార్ టి. చన్నయ్య పెట్టుకున్న అపీల్ పై జస్టిస్ బాసిరెడ్డి, హెచ్.ఎ అయ్యర్ తో కూడుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి విచారణను ప్రారంభించింది-

పంజాబ్‌కు మిడుతల ప్రమాదం

చండీఘర్, జూన్ 11

పశ్చిమ పాకిస్తాన్‌లోని లాహోర్ డివిజన్‌లో మిడుతలు బాగా గ్రుడ్లు పెట్టినవని అందువలన పంజాబ్‌ప్రభుత్వానికి మిడుతల ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి రాగలదని నేడు అధికార ప్రకటనలో తెలుపబడింది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో దజను మిడుతల దండ్లు ప్రవేశించాయని ఇవి వర్షాలు ప్రారంభం కాగానే రెండు మూడు వారాలలో గ్రుడ్లు పెడతాయని ఈ పరిణామవలన కలదు. ఫెరోజ్‌పూర్ జిర్కా, మోగా తహసీల్‌లలో గూడా మిడుతల దండ్లు ప్రవేశించాయట.

నేషనల్ హాట్స్ యూనియన్ కార్యదర్శి హర్షం

భువనగిరి, జూన్ 11

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ దామోదరం సంజీవయ్యను ఎన్నుకొన్నందుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ భువనగిరి నేషనల్ హాట్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పాపయ్య నేడొక ప్రకటన చేశారు. శ్రీ సంజీవయ్యను ఇది ప్రత్యేకముగా గౌరవించడమే అయినప్పటికీ శ్రమజీవులైన ప్రతివారిని ఈ చర్యవలన గౌరవించినట్లే కాగలదని ఆయన పేర్కొన్నారు.

ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షతకు మైత్రేయిబోసు ఎన్నిక

కలకత్తా, జూన్ 11

పశ్చిమ బెంగాల్ ప్రముఖ కార్మిక నాయకురాలు డాక్టర్ శ్రీమతి మైత్రేయి బోస్ (ఎం.ఎల్.ఏ.) నేడు ఏకగ్రీవంగా భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు 1962-63సంవత్సర రానికి అధ్యక్షురాలుగా ఎన్నుకోబడినారు

డా॥ బోస్ పేరు మైత్రేయి జూన్ ప్రతిపాదించారు. డా॥ జి.ఎస్. మేల్ బోత్రే ఎం.పి. బలపరిచారు. వీరుగడచిన ఏడు సంవత్సరాలుగా పశ్చిమ బెంగాల్ ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షురాలుగా ఉన్నారు. 1944 లో వీరు ట్రేడ్ యూనియన్ ఉద్యమములో చేరారు. రేవు కార్మికుల సమస్యలో ఎక్కువ శ్రద్ధ తీసుకున్నారు. వివిధ అంతర్జాతీయ కార్మిక సమావేశాలలో భారతీయ కార్మికులకు ప్రాతినిధ్యము వహించారు.

విశాఖపట్టణం జైలులో ఇద్దరు ఖైదీల మృతి

హైదరాబాదు, జూన్ 11

విశాఖపట్టణం సెంట్రల్ జైలులో గల విచారణలోఉన్న ఖయిదీలిద్దరు జూన్ 8వ తేదీన మరణించారు, ఆహారంలో ఏదో విష పదార్థము కలసి వుండటమువల్ల వీరి మరణము సంభవించిందని అనుమానింపబడుతున్నది.

ఇద్దరు విచారణలోగల ఖయిదీలు మరో నలుగురు సాధారణ ఖయిదీలు ఇడ్లీ, ఉప్మా తిన్నారట- ఈ విచారణలో ఉన్నవారిలో ఒకరు వెంటనే స్పృహతప్పి చనిపోగా, రెండవ అతను ఆస్పత్రికి మార్చబడినాడు- అక్కడ అతను అనువుల కోల్పోయాడు.

వర్కింగు జర్నలిస్టులకు రెండవ వేజ్ బోర్డు

న్యూఢిల్లీ జూన్ 11

వర్కింగు జర్నలిస్టులకయిమాత్రమే ప్రభుత్వము రెండవ వేజ్ బోర్డును నియమింప దలుస్తున్నదని ఈ పరిశ్రమలోని పనివారలందరికై వేజ్ బోర్డును ఏర్పరచే ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఏదీ లేదని నేడు లోకసభలో ఎస్. ఎమ్. కెర్కర్ చేసిన ప్రశ్నకు కార్మిక ప్లానింగు శాఖల ఉపమంత్రి సి-ఆర్ - పట్టాభిరామన్ తెలిపారు.

పాకిస్తాన్‌కు నాగదుండగుల పరారీ బాధ్యత

అస్సాం ప్రభుత్వానిది కాదని భారత సైన్యానిదని చాలిహా ప్రకటన

షిల్లాంగ్, జూన్ 11

గత నెల మొదటి తేదీన పాకిస్తానుకు రెండువందల నాగదుండగులు తప్పించుకొని పారిపోవడం దురదృష్టకరమైన విషయమని ఐతే దీనికి సివిల్ అధికారులు బాధ్యులుకారని అస్సాం ముఖ్యమంత్రి విమలప్రసాద్ చాలిహా తెలిపారు.

అస్సాం శాసనసభలో కె.ఎన్. కాకాతీయ తెచ్చిన ప్రతిపాదనకు సమాధానమిస్తూ 1958 జులైనుండి ఇండియా పాకిస్తాన్ సరిహద్దు, ఉత్తర బార్ కొండల విభాగం రక్షణ బాధ్యతను సైన్యం తీసుకున్నదని అందువల్ల నాగదుండగులకుసంబంధించిన అందిన సమాచారమంతా ఎప్పటికప్పుడు సైనిక అధికారులకు చేరవేయడమవుతున్నదని చాలిహా తెలిపారు.

అనంతపురం జిల్లాలో శిస్తుమాఫీ

165 గ్రామాలకు వర్తింపు

హైదరాబాద్, జూన్ 11

అనంతపురంజిల్లాలోని 165 గ్రామాలలో కాటక పరిస్థితి ఏర్పడి మూడు సంవత్సరాలనుండి వరుసగా శిస్తు వసూలు ఆపు చేయబడిన 1867 ఫసలికి సంబంధించిన రు. 88852 = 02 న. పైశిస్తును మాఫీచేయ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించింది.

శుభవార్త

ఆల్ ఇండియా హాన్-యదిబుల్ ఆయిల్ ఇండస్ట్రీ అసోసియేషన్, 4749/A, న్యూబోయిగూడ, సికింద్రాబాద్ వారు సంగారెడ్డి, గజ్వేల్, సిద్దిపేట, కరీంనగర్, జనగామ, నార్కట్‌పల్లిలను కేంద్రములుగా చేసుకొని వేపకాయలు, వేప విత్తనములు కొనుటకు సంసిద్ధముగా యున్నారు. వలయువారు వివరములకు పై వారితో సంప్రదించండి.

కూర్మపల్లిలో గ్రామీణ పారిశ్రామిక వాడ

నెలకొల్పుటకు చింతపల్లి సమితి స్థాయీసంఘ నిర్ణయం

చింతపల్లి, జూన్ 11

గత నెల 4వ జరిగిన స్థానిక పంచాయతీ సమితి బ్లాక్‌కు చెందిన 1,2 స్థాయీ సంఘాల సమావేశాలలో బ్లాక్ ప్రాంతంలో వ్యవసాయోత్పత్తి పెంపుచేయు కార్యక్రమంక్రింద శివన్న గూడా నాంపల్లిలో సీజనల్ గోదాములు నెలకొల్పి తద్వారా రసాయనిక యెరువులు సరఫరాచేయ నిశ్చయించబడినది.

పంచాయతీ సమితి నిధుల నుంచి కొంతసొమ్ము యీ గోదాముల నిర్వహణ ఖర్చులకు వినియోగించబడుతుంది ఈ సందర్భంలో రూ 5 వేలు సమితి నిధులలో కేటాయించబడినది. ఖరీఫ్ పంట ఉద్యమం నిర్వహించుటకు 6 గ్రామాలను స్థాయీసంఘం ఎంపిక చేసింది. ఈ సంవత్సరంలో కొత్త మాతులు త్రవ్వడానికి రూ 5 వేలు ఋణంగా యివ్వడానికి కమిటీ నిశ్చయించింది.

బ్లాక్ ప్రాంతంలో తలెత్తిన మహిళల నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకై "చేప్ వీవింగ్" కేంద్రాన్ని నెలకొల్పుటకు కమిటి సభ్యులు నిర్ణయము తీసుకొన్నారు.

ఈ కేంద్రం నెలకొల్పుటకు రూ 4100లు ఖర్చుకాగలదని అంచనా వేయబడినది. కూర్మపల్లి గ్రామంలో గ్రామీణ పారిశ్రామిక వాడ నెలకొల్పుటకు కమిటీ సభ్యులు నిశ్చయించారు. నవీన యంత్రపరికరాలు తయారుచేసి యిచ్చే పరతుపై నలుగురు వృత్తి కళాకారులను నియమించుటకు సమావేశంలో కమిటీ సభ్యుల ఆమోదం లభించింది. ఆయా శాఖల విస్తరణాధికారులు సమర్పించిన డైరీల సమీక్ష పూర్తి అయినమీదట స్థాయీ సంఘాల సమావేశాలు ముగిశాయి.

—...

శ్రీపురుషోత్తందాస్ టాండన్

ఆరోగ్యస్థితి క్షీణిస్తున్నదట

అలహాబాదు, జూన్ 11

మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ఆరోగ్య పరిస్థితి నిన్నటి నుండి దిగజారిపోతున్నట్లు నేడిక్కడ తెలుపబడింది. ఆయనకు క్రమంగా స్మృతితప్పుతున్నదనీ బలవర్ధకాహారమేమీ ఆయన తీసుకోజాలకపోతున్నారనీ కాగా గూడా ఇంజెక్షన్లు ఇవ్వాల్సివస్తున్నదనీ ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టరు ప్రకటించారు.

.....

పి.ఎస్.పి. సోషలిస్టు పార్టీల లీనీకరణ జరుగదనిడా.లోహియా

లక్నో జూన్ 11

పి.ఎస్.పి. సోషలిస్టుపార్టీల లీనీకరణ సాధ్యంకాదని సోషలిస్టు పార్టీ నాయకుడు డా॥ రాంమనోహర్ లోహియా అన్నారు. విప్లవవాద కార్యక్రమాలను అనుసరించదలిచినవారు, యూనిట్లు సోషలిస్టు పార్టీలో చేరుతారని ఆయనఅన్నారు పార్టీలో చేరేవారినిమిత్తం అన్నిస్థాయీల్లోను నాయకత్వాన్ని మార్చవలసిందిగా తాను సోషలిస్టుపార్టీకి సూచిస్తానని కూడా ఆయన అన్నాడు.

...—

మూసీప్రాజెక్టు వివరాలు

హైదరాబాద్, జూన్ 11

1954లో ప్రారంభింపబడిన మూసీ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 118 14 లక్షల రూపాయలు. ఈప్రాజెక్టుపూర్తి చేయబడిన నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకాలో 88 వేల ఎకరాల భూమికి సేద్యపు నీటిని ఇస్తుంది. 1960-61 లో రెగ్యులేటర్ గేట్ల అమర్చే పని పూర్తి అయింది. 1960-61లో రు. 48.49 లక్షలు ఖర్చు పెట్టబడింది.

—...

తిరుమలగిరిలోని బాలికల ఉన్నత పాఠశాల

సికింద్రాబాదు, జూన్ 10

తిరుమలగిరిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు అదనపు భవనాన్ని నిర్మించుటకు తిరుమలగిరి (సికింద్రాబాదు)నివాసి శ్రీ కల్లురామ్ రు. 7100 విరాళం ఇచ్చారు.

ఈ భవన నిర్మాణానికై హైదరాబాదు జిల్లా పరిషత్తు గూడారు. 500 విరాళ మిచ్చింది-



శుభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ దశమి
తె 5-31 హస్త రా 7-51
తె వ 4-29 నుంచి
(శాలివాహన శకము: 22-2-1884)
12 6.1962 మంగళవారము

"కావున గురువంశోత్తమ, నీవును సదసత్పరిశీలనచే యముచిరంబైవ అలఁజేయు నీయది, గావించుం జిరములైన కార్యఫలములన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

12 జూన్ 1962

మంగళవారము

పాకిస్తాన్ ప్రజాస్వామ్యం

పాకిస్తాన్ లోని ప్రజాస్వామ్యాన్ని నేతిబీరకాయలోని నెయ్యితో పోల్చడం సమంజసముగా ఉంటుంది. సైనిక నియంత ఆయూబ్ ఖాన్ యినుపపాదాల క్రింద మార్షల్‌లా అమలులో నుండగానే పాకిస్తాన్‌లో యెన్నికలు జరిగినవి. పరియేరి ఆరేడు కోట్ల జనాభా నుండి యెనభై వేల మంది ఓటర్లను మాత్రం ఆయూబ్ ఖాన్ యెన్నిక చేసినాడు ఆయూబ్ ఖాన్ మనసుకు నచ్చని కొందరు రాజకీయ వేత్తలకు యెన్నికలలో పోటీ చేయుటకు గూడ అవకాశం దొరుకలేదు. అసలు యెన్నికల్లో రాజకీయ పక్షాలన్నవి లేవు! యెన్నికల తరువాత శాసన సభ్యులు రాజకీయ పక్షాలుగా యేర్పడడం గూడ పాకిస్తాన్ నియంతకు యిష్టం లేదు. ఇదే అభిప్రాయాన్ని అతను యిటీవల ప్రకటించుటతో కొందరు రాజకీయ వేత్తల హృదయాలలో పొటమరించిన ఆశలు అడియాసలై పోయినవి. కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం లేదని వెరి కేకలు వేస్తున్న పాకిస్తాన్ పాలకులు ప్రపంచంకళ్లు మూసుకుని కూర్చున్నదని, పాకిస్తాన్ పరిస్థితులను గమనించుటలేదని అనుకుంటున్నారు. ఇన్ని సంవత్సరాలు గడచినా పాకిస్తాన్ ప్రజలకు బ్యాలెట్ పెట్టెలు యేవిధముగా ఉంటాయో గూడ తెలియదు. ప్రజాస్వామ్యం పాకిస్తాన్ పాలకుల దృష్టిలో శుష్కమైన సిద్ధాంతం. ఇక రాజనీతిశాస్త్రజ్ఞులు, చరిత్రకారులు పాకిస్తాన్ లో యీ రోజున అమలునందున్న "ప్రజాస్వామ్యాన్ని" యేవిధంగా నిర్వచిస్తారో వేచి చూడవలసి యున్నది.

ఇంత అంధకారంలోను పాకిస్తాన్ ప్రజలకు ఒక్క ఆశాకిరణం మార్షల్‌లా యెత్తివేత. ఇటీవల అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ పాకిస్తాన్‌లో సైనిక పాలనతో ప్రారంభమయిన మార్షల్‌లాను యెత్తివేయుచున్నట్లు ప్రకటించినారు. కొంతవరకైనా నియంతృత్వం సడలుచున్నందుకు పరిస్థితులు కుదుటపడుతున్నందుకు ప్రజాస్వామ్య వాదులు హర్షించకతప్పదు. అయితే యీ మార్షల్‌లా యెత్తివేతను పాకిస్తాన్‌లో ప్రాథమికసత్వాల పునరుద్ధరణకు సూచకంగా భావించజాలము. అటువంటి అభిప్రాయానికి యెంతమాత్రమును చోటివ్వకుండా ఆయూబుఖాన్ రాజకీయ పక్షాలకు తన వ్యతిరేకతను వెల్లడించినాడు. తిరిగి మరొకసారి "ప్రజాప్రతినిధులు" అనబడేవారిచేత తన అధ్యక్ష పదవికి, నియంతృత్వాధికారానికి ఆయూబుఖాన్ ముద్రవేయించుకోవడం గూడ యెవరికీ ఆశ్చర్యాన్ని కలిగించదు.

ఇదివరకు పాకిస్తాన్‌లో రాజకీయ పక్షాలు అధికారంలో నున్నప్పుడు చీటికిమాటికి చిన్నచిన్న విషయాలపైన తగాదాలు జరుగుచుండెడివి. పాకిస్తాన్ రాజకీయ వేత్తలు విధానాలకు, కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వకుండా కేవలము ఒక పక్షాన్ని అధికారము నుండి తొలగించుటకు మరొక పక్షమును బలపరచిన సంగతి అందరికిని తెలిసినదే. పాకిస్తాన్ ప్రజల పురోభివృద్ధికి పనికివచ్చెడి ఆర్థిక విధానాలనుగాని, కార్యక్రమాలనుగాని అధికారములోనికి వచ్చిన యే రాజకీయ పక్షమును రూపొందించలేకపోయినది. సుస్థిరమైన ప్రభుత్వాన్ని యే రాజకీయ పక్షము గూడ యేర్పాటు చేయలేకపోయినది. ఈ బలహీనతకు కారణము రాజకీయ పక్షాలలో ఐక్యత లోపించడము, ప్రజలలో రాజకీయ చైతన్యము కొరవడడము. అంతమాత్రమున ప్రజాస్వామ్యమును, రాజకీయ పక్షాలను కాదని సైనిక నియంతృత్వమును బలపరచుట అవివేకము మాత్రమే కాగలదు.

—

జర్మన్ టెలివిజన్‌లో ఇండియాను గూర్చి ప్రచారం

హేంబర్గు, జూన్ 11

"ఆసియా స్వరూపం" అను శీర్షికను ఇటీవల జర్మన్ టెలివిజను కార్పొరేషన్ ప్రవేశపెట్టి నేటిభారత దేశంలోని జీవన సమస్యల్ని గూర్చి కార్యక్రమం ఒకటి నాలుగుభాగాల్లో ప్రసారం చేసింది ప్రఖ్యాత విలేఖరి హేన్లు,వాల్టర్ బెర్గు ఇండియాలోపలుభాగాలు పర్యటించి విషయాల్ని సేకరించి కార్యక్రమం జయప్రదం కావించారు. "ఋషులు- ప్రభుత్వాధినేత" అను రెండవ కార్యక్రమంలో భారత దేశంలోని భిన్నమత వర్గాల్ని సామరస్యంగా సహజీవనమేలాగ సాగిస్తున్నదో చూపించారు. మూడవకార్యక్రమం రాజాధి రాజులయిన పన్ను చెల్లించవలసిందే అను క్రొత్త సామాజిక వ్యవస్థ స్థాపనకు పునాదులేర్పడడం గూర్చిన విషయం" హిమాలయాలలో సరిహద్దు సమస్య వాల్గల కార్యక్రమం. ఈ కార్యక్రమాల్ని జర్మనులు చాల శ్రద్ధతో తిలకించారు.

(యు పి.యస్.)

పంచాయతీ సమితులు పవిత్ర స్థలాలు

భీమదేవరపల్లి సమితి భవనాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఉద్బోధ

కరీంనగరు, జూన్ 11

గ్రామాల అభ్యున్నతికోసం అమలుసరచబడుతున్న వివిధఅభివృద్ధి కార్యక్రమాలపట్ల ప్రజలు సహకరించి శ్రద్ధగా పాల్గొనాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఉద్బోధించారు.

భీమదేవరపల్లి పంచాయతీ సమితి హెడ్ క్వార్టర్సు భవనానికి నిన్న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రజలు తమ బాధ్యతల్ని గుర్తెరిగి హృదయపూర్వకంగా తమధర్మాల్ని నిర్వర్తించడానికి పూనుకోవలసిన సమయమిది అన్నారు.

పంచాయత్‌సమితులు పవిత్రస్థలాలనీ అవసమ్మకాలకు పరస్పర ద్వేషాలకు తావు ఉండరాదనీ, ప్రతివారూ గ్రామాభ్యుదయానికే అంకితంకావాలనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పాధన అనంతరం నగరాలకు ప్రాధాన్యంతగ్గి గ్రామాలప్రాధాన్యము ఇనుమడించిందనీ దేశములో ప్రజాస్వామికపు భవిష్యత్తు గ్రామాల అభివృద్ధి మీదనే ఆధారపడి ఉంటుందనీ శ్రీ సంజీవరెడ్డి పెచ్చరించారు.

అభివృద్ధి కార్యక్రమాలకై వెచ్చించే ధనం వలన ప్రజలకు సంపూర్ణమైన లాభం చేకూరాలనీ అప్పుడే మనం చేసేఖర్చుకు అర్థతఉంటుందనీ ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నిమగ్నులయిఉన్న అధికారులు అనధికారులు కూడా రైతులు తమ సేద్యమును అభివృద్ధిపరచుకోడానికి మార్గదర్శకత్వం యివ్వాల్సిందిగా ఆయన కోరారు.

సమావేశానికి రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని ఉత్తమ పంచాయతీ సమితులలో భీమదేవరపల్లిసమితిఒకటిఅనిఆయనఉగ్గడించారు. తాము నిర్వహించవలసిఉన్న అభివృద్ధికార్యక్రమాలనుతప్పకపూర్తి చేయడానికి శపథం పూనాల్సిందిగా ఆయన ప్రజల్ని కోరారు.

....—

అక్టోబర్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా టి.బి. సీళ్ళ అమ్మకం ఉద్యమం

హైదరాబాదు, జూన్ 11

వచ్చే అక్టోబరు నెలలో రాష్ట్ర వ్యాప్తంగా టి.బి. సీళ్ళ విక్రయోద్యమం నిర్వహించుట ఆంధ్రప్రదేశ్ క్షయవ్యాధి నివారణ సంస్థ నిశ్చయించింది 11వ టి.బి. సీళ్ళ అమ్మకంవల్ల సుమారు లక్ష రూపాయలు వసూలు అయ్యాయి. 10వ టి.బి. సీళ్ళ అమ్మకపు ఉద్యమం నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానము వహించింది. రూ 72.722లు విలువ కలిగిన టి.బి సీళ్ళు యిక్కడ అమ్ముడుపోయాయి. 10వ టి.బి. సీళ్ళ అమ్మకపు కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ ప్రారంభించారు.

క్రియాశూన్యమైన తీయని మాటలు

కార్మికుల సంతృప్తి పరచలేవని మైకెల్ జాన్ ప్రకటన

కలకత్తా, జూన్ 11

కేవలం తీయతీయనిమాటలు వాగ్దానాలతో ప్రయోజనం లేదని మాటలపైనే శ్రామికవర్గం జీవింపజాలదని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు మైకెల్ జాన్ నేడు ఇక్కడ తెలిపారు. సమాజంలోని వివిధ వర్గాలలో నేడు అసంతృప్తి మరియు సంపదలలో కాన్పించే తీవ్రమయిన వ్యత్యాసాల నిర్మూలనకు నిర్దిష్టమైనతర్యలుతీసుకోబడాలని వాని ఫలితాలు అందుబాటులోనికి రావాలని శ్రామికులు కోరుకున్నారన్నారు.

నేడు హౌరాలో ప్రారంభమైన ఐ.ఎన్.టి.యు.సి. 18వ సభలలో ప్రసంగిస్తూ శ్రీ జాన్ పై విధముగా పెచ్చరించారు. ఈ వార్షిక సభలకు దేశపు వివిధ భాగాలనుండి వాలుగు వేల డెలిగేట్లు పరిశీలకులు హాజరయినారు-

పోషణను సమాజాన్ని తీవ్రగతిన పర్వరచడంలోనే శ్రామిక ప్రజల భవిష్యత్తు కలదని ప్రణాళికా బద్ధంగా అభ్యుదయకర విధానాల ద్వారా ఆర్థిక రంగంలో ప్రభుత్వము స్వయం సమృద్ధతను సాధింపదలుస్తున్నదని ప్రభుత్వం తన సోషలిస్టు విశ్వాసాల అమలు పెట్టగలదని వీరు ఆశించారు. గడచిన రెండు ప్రణాళికలలో ఆర్థిక రంగంలో గమనార్హమైన అభివృద్ధి సాధింపబడిందని మూడవ ప్రణాళిక గూడా ఈ రంగంలో జరుగుతున్న మహత్తరకృషి అని పరిస్థితులు ఇంకా అభివృద్ధి చెందగలవని వీరన్నారు.

—

ప్రొ॥ కున్వర్ మొహమ్మద్ అష్రఫ్ మృతి

బెర్లిన్, జూన్ 10

ప్రొఫెసర్ కున్వర్ మొహమ్మద్ అష్రఫ్ 59 వ వట గత గురువారము మరణించారు. తూర్పు బెర్లిన్ విశ్వవిద్యాలయంలో భారత వ్యవహారాల సంస్థలో ప్రొఫెసర్ గావిధులనిర్వహించారు

ప్రయివేటు రంగంలో గడియారాల ఉత్పత్తి

రెండు బొంబాయి సంస్థల పథకాలకు ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 11

ప్రయివేటు రంగంలో గడియారాల ఉత్పత్తి చేయుటకు రెండు బొంబాయి సంస్థలు తయారుచేసిన పథకాలు ఆమోదింపబడినవని పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానందకమంగో నేడు లోకసభలో తెలిపారు.

పై రెండు పథకాల పెట్టుబడికి భారతీయ సంస్థలు 50 శాతం భరిస్తాయి. మిగతా 50 శాతం విదేశీ సహాయముంటుంది.

మరో రెండు పథకాలు కూడ ఆమోదింపబడినవి. కాని వీటి విషయములో విదేశీ సహాయాన్ని గూర్చి అంతిమ ప్రతిపాదనలనంద జేయలేదని మంత్రి చెప్పారు.

లఘు పరిశ్రమల రంగంలో మరో 7 సంస్థలు గడియారాల ఉత్పత్తి చేయుటకు తయారుచేసిన పథకాలు గూడ ఆమోదింపబడినవని ఆయన వెల్లడించారు.

—

అస్సాంనుండి 677 మంది పాకిస్తానీల పంపివేత

కరీంగంజ్, జూన్ 11

అస్సాంనుండి- ముఖ్యంగా సిబ్సాగర్, నేగాంగ్ జిల్లాలనుండి-గత రెండు నెలల్లోను 497 మంది పాకిస్తానీలు పాకిస్తాన్‌కు పంపివేయబడ్డారని వీరికి క్విట్‌ఇండియా నోటీసు లివ్వబడ్డాయని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది

గతఐదు నెల్లో సరైన పాస్ పోర్టులు లేనందున అస్సాంనుండి మరో 180 మంది పాకిస్తాన్ పౌరులు వెళ్ళగొట్టబడ్డారని కూడా తెలుపబడింది

కూర్చుపాకిస్థాన్ లో మతకల్లోలాలవల్ల 48 మంది హిందువులు కూడా అస్సాంకు వలస వచ్చారని తెలుపబడింది.

.....

గాగ్‌దీవి పూర్తిగా ఖాళీ

పశ్చిమఇరియన్ పోరాటం

హోలాండియా, జూన్ 11

పశ్చిమ ఇరియన్‌లోని చిన్నదీవి గాగ్' అనుదానినుండి ప్రజలందరూ ఖాళీ చేశారట ఈ గాగ్‌దీవి సోరాంగ్ కు 160 మైళ్లు దూరాన ఉంది. ఇది ఇండోనేషియాకు అతి సమీపంలో ఉన్నదీవికూడా.

ఈయేడాదిలో గాగ్ దీవిలో ఇండోనేషియా పారాట్రూపర్ దళాలు, డచ్చిదళాలు పోరాడినన్నాయి.

—...

పంటలను యెక్కువ చేయటానికి నూనె వినియోగం

మాస్కో, జూన్ 11

నూనెలలో ఒక భాగంగాఉండే కొన్ని ఆమ్లాలు మొక్కల పెరుగుదలకు అద్భుతంగా తోడ్పడుతాయని ఆర్ బై జానీ విజ్ఞానశాస్త్రవేత్త గుసెనోవ్ నిర్ధారణచేశారు. గుసెనోవ్ చేసిన పరిశోధనల ననుసరించి మొక్కల పెరుగుదలకు ప్రోత్సాహం కలుగజేసే పదార్థాలను స్థానికంగా దొరికే పదార్థాల నుండి రూపొందించటానికి ఓల్గా తీరంలోని క్యుబిషేవ్ నగరానికి చెందిన నూనె పరిశోధక సంస్థ కృషి చేస్తున్నది. ఉపయోగం లేకుండా పోయే నూనెనుండి అప్పుడే యిలాంటి విలువైన పదార్థాన్ని రూపొందించింది. ఖనిజపు చెరువుల ప్రాశస్త్యాన్ని యిది పెంపొందజేస్తుంది.

—...

ముషీరాబాదులోని మురికికూపాలు

తొలగింపునకు కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాదు, జూన్ 11

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, మురికినిర్మూలన పథకం ముషీరాబాదులో త్వరలో అమలు జరుపనంకల్పించిందని కార్పొరేషన్ అధికార ప్రతినిధి ఒకరు తెలియ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధులలో బాగా పెరిగిపోయిన మురికికూపాలను అక్కడ నివసించే వారికి గృహ వసతి చూపినమీదట క్రమేణా ఒకదానివెంట ఒకటి తొలగించబడతాయని ఆయన వివరించారు.

శ్రీ సంజీవయ్యకు అభినందనలు

హైద్రాబాద్, జూన్ 11

మన సంజీవరెడ్డిగారిని ఆహ్వానించి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షునిచేసినట్లుగానే ఆస్థానమున తిరిగి మనసంజీవయ్యగారు అధిష్ఠించునట్లు చేసిన మన రాష్ట్రనూతన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారికి ఆంధ్రప్రదేశ్ తరపున పి.సి.సి. అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కృతజ్ఞతలు అందజేశారు. శ్రీ సంజీవయ్యనుకూడా ఆయన అభినందించారు ఆయన హయాములో కాంగ్రెసు యింకను బలవత్తర సంస్థగా రూపొంది, చరిత్ర ప్రసిద్ధం కావాలని శ్రీ బ్రహ్మయ్య ఆశించారు.

ఆత్మకూరు తాలూకా యువజన కాంగ్రెసు సమితి సమావేశము ఆత్మకూర్ తాలూకా కార్యదర్శి శ్రీ రాజాసోంఖూపాల్ అధ్యక్షతన ఈనెల 27వ తేదీన జరిగెను. సమావేశములో సమితి అధ్యక్షుడయిన శ్రీ కొండా హన్మంతరెడ్డి ప్రసంగిస్తూ మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అఖిలభారత కాంగ్రెసు సంస్థ అధ్యక్షపీఠము నలంకరించినందులకు హర్షము వెలిబుచ్చారు; అతి చిన్నవయస్సులో సుప్రసిద్ధమైన సంస్థ అధ్యక్షపీఠము నలంకరించినందులకు తొలి హరిజనుడుగా మహోన్నతమయిన పదవిని అలంకరించి దేశచరిత్రలో సువర్ణాక్షరములతో వ్రాయబడే ఘట్టమును సృష్టించినందులకు హర్షము వెలిబుచ్చుతూ తీర్మానించబడింది కూడా.

వీరవాసరంరవీంద్రనాథ్ కాగూర్ ఇండస్ట్రియల్ స్కూలు ఆవరణలో జరిగిన అభినందన సభలో శ్రీ సంజీవయ్య అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడినందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ తీర్మానించారు.

సభకు జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డేనియల్ స్మిత్ అధ్యక్షత వహించిరి. ఇండస్ట్రియల్ స్కూలు కరస్పాండెంటు శ్రీ హేమకుమార్, శ్రీ వల్లభాపురము చివెంకయ్య శ్రీ మాతల పాటి జయరాజు శ్రీ ఎల్. సుందరరావు (పంచాయతీ బోర్డు ఉపాధ్యక్షులు) శ్రీ సంజీవయ్య గుణగణాలను ప్రశంసిస్తూ ప్రసంగించిరి. అఖిలభారత కాంగ్రెసు కమిటీ వారు ఎన్నుకున్నందుకు కార్యనిర్వాహక కమిటీవారిని అభినందిస్తూ తీర్మానించిరి సభకు సుమారు 200 మంది హాజరయిరి-

—

ఆంధ్ర, తెలంగాణ నర్సుల సర్వీసులలో భేదాలు

తొలగించుటకు ఉన్నతాధికార సంఘాన్నేర్పాటు చేయాలని నర్సుల సమ్మేళనం విజ్ఞప్తి

గుంటూరు, జూన్ 11

ఆంధ్ర, తెలంగాణప్రాంతాలనర్సుల సర్వీసులను సమీకరించుటపల్ల కలుగు యిబ్బందులను పరిశీలించి, రెండు ప్రాంతాలలో పనిచేయు నర్సుల సర్వీసు పరిస్థితులందలి విభేదాలను తొలగించుటకు ఒకఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ఆంధ్రప్రదేశ్ నర్సుల 6వ వార్షిక సమ్మేళనంలో అభ్యర్థించనైనది

మొదలియార్ కమిటి నివేదికను దృష్టిలో నుంచుకొని వివిధ నర్సుల పేస్కేళ్ళను పరిశీలించి రివైజ్ చేయాలని గూడ ప్రభుత్వాన్ని అభ్యర్థించుట జరిగింది- విద్యార్థి నర్సులు రు. 3600 సెక్యూరిటీ డిపాజిటు నీయాలను నిర్బంధాన్ని గూడ సడలించాలని సమ్మేళనం కోరింది.

మేల్ నర్సులు ఉన్నత కోర్సులను చదువుటకు అవకాశాలు కల్పించాలని, నర్సులకు గృహవసతి పఠనాలయ సౌకర్యాలు కల్పించాలని హైద్రాబాద్ ప్రసూతి వైద్యాలయానికి చెందిన రోగర్స్ విషయమై న్యాయవిచారణ జరుపాలని సమ్మేళనం తీర్మానించింది.

దాదాపు 100 మంది విద్యార్థి నర్సులు కుమారి మేరీమాథ్యూస్ అధ్యక్షతన సమావేశమై తమ సంఘ ప్రాంతీయ శాఖ నేర్పాటు చేయుటకు తీర్మానించారు. రాష్ట్రశాఖ నిబంధనావళిని రూపొందించుటకు నిధులసేకరణకు శాశ్వాలిక కమిటీ కుమారి లిల్లీ థామస్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది.

—

నర్సాపూర్ రేవు అభివృద్ధికి మంత్రి హామి

తాడేపల్లిగూడెం, జూన్ 11

నర్సాపూర్ రేవును అభివృద్ధి పరచిన వ్యాపారానికి మిక్కిలి సహాయకారి కాగలదని స్థానిక శాసన సభ్యులు. వర్తకులు మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ యీమధ్య నర్సాపూర్‌ను దర్శించినప్పుడు నచ్చజెప్పారు.

నర్సాపూర్ రేవును అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం కృషిచేయగలదని మంత్రి హామీయిచ్చారు. ఈరేవు నభివృద్ధిపరచినచో పడ్లు, బియ్యము, చేపలు, పంచదార, చెరకు కాయలు పశ్చిమగోదావరి జిల్లా మరియు తూర్పు గోదావరిజిల్లా కొన్ని తాలూకాలనుండి ఎగుమతిచేయుటకుసౌకర్యమేర్పడుతుంది

రాజకీయ పార్టీలకు రేడియో ద్వారా ప్రచారావకాశం

కల్పించాలన్న ప్రతిపాదనకు సమాచార, ప్రసార ఉపమంత్రి విముఖత

న్యూఢిల్లీ, జూన్ 11

ఆల్ ఇండియా రేడియో ద్వారా రాజకీయ పార్టీలకు ప్రసారావకాశాలను కల్పించాలని చేయబడిన సూచనను సమాచార, ప్రసార ఉపమంత్రి శ్రీ శ్యాంనాథ్ నేడు లోకసభలో తోసిపుచ్చారు.

జాతీయ సమైక్యత మొదలైన అంశాలపై యేవైతే అందరికీ సమ్మతమైనవో ప్రచారావకాశాలను రాజకీయ పార్టీలకు కల్పించేందుకు చేయబడిన సూచనను మాత్రం పరిశీలిస్తామని ఆయన చెప్పారు.

రాజకీయ పార్టీలకు రేడియో ప్రసారంలో అవకాశం కల్పించకుండుటకు కారణాలను వివరిస్తూ ఆల్ ఇండియా రేడియో ద్వారా పార్టీ ప్రచారాల ననుమతించుట ప్రభుత్వ విధానంకాదని మీదుమిక్కిలి అన్ని పార్టీల కామోద యోగ్యమగు పథకాన్ని రూపొందించుట సాధ్యం కాని పనియని ఆయన తెలిపారు.

ఎన్నికల సందర్భంలో కొంతకాలం ప్రచారార్థం సమయం కేటాయించుకున్న ప్రతిపాదనకు పార్టీలమధ్య సమయంపై యేకాభిప్రాయం ఉదరనందున యెన్నికల కమిషన్ స్వస్తి చెప్పాల్సివచ్చిందని ఆయన చెప్పారు.

—

ఆదిలాబాదులో ఖరీఫ్ ఉద్యమం

కొన్ని ప్రత్యేక గ్రామాలలో ప్రారంభించుటకు తలంపు

ఆదిలాబాద్, జూన్ 11

వరి, జొన్న, మక్కజొన్న, రాగి ఉత్పత్తులను పెంచుదుద్దేశంతో 1962-63 ఖరీఫ్ పంటకాలంలో ఆదిలాబాదు జిల్లాలో ఖరీఫ్ ఉద్యమము ఆరంభించుటకు సంకల్పించబడింది. వివిధ మంచిపద్ధతులద్వారా యీ సంవత్సరమున ఉత్పత్తిని పెంచుటకు ప్రయత్నాలు జరుగుతాయి. జిల్లా బ్లాక్, నాన్‌బ్లాక్ ప్రాంతాలకు చెందిన కొన్ని ప్రత్యేక గ్రామాలలో యీ ఉద్యమ మారంభింపబడుతుందని జిల్లా వ్యవసాయాధికారి తెలియజేశారు. ప్రతి వి.ఎల్.- డబ్ల్యు. సర్కిల్‌లో ఈ ఉద్యమానికయి ఒక గ్రామం ఎంపిక చేయబడును. ఈ విధంగా యెంపిక చేయబడు గ్రామాలలో ప్యాకేజి పథకం ప్రాతిపదికపై ఉద్యమ కార్యక్రమాన్ని రూపొందించి మేలురకం విత్తనాలు, యెరువులు సరఫరా చేయుటేగాక ఋణాలుయిచ్చి రైతుల యితర వ్యవసాయావసరాలు గూడ పూర్తిగా తీర్చబడును. పిమూనాల ద్వారా మందులుచల్లు కార్యక్రమం గూడ యీ ఉద్యమంలో నుంటుంది. ఈ విధంగా మందుచల్లుటకు ఎకరాకు రు. 6 ఖర్చగును. ఈ ఖర్చులో 50 శాతం సబ్సిడీకింద నీయబడును.

.....

బాలానగరం సర్‌పంచ్ రాజీనామా

హైద్రాబాదు, జూన్ 11

బాలానగరం సర్పంచ్ శ్రీ యస్. బాలయ్యపై పంచాయతీ సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించి నిశ్చయించగా ఆయన తమ పదవికి ఏప్రిల్ 28న రాజీనామా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

—

ప్రెసిడెంట్ నాసర్ హామీ

కైరో జూన్ 11

భద్రతా మండలిలో కాశ్మీర్ చర్చకు వచ్చినప్పుడు భారత దేశానికి ఐక్యఅరబ్ పబ్లిక్ పూర్తిమద్దతు ఇవ్వగలదని ప్రెసిడెంట్ నాసర్ హామీ ఇచ్చారు.

—

జూన్ 14 న శ్రీ మీనన్ న్యూయార్క్ ప్రయాణం

బొంబాయి, జూన్ 11

భద్రతా సంఘంలో కాశ్మీర్ సమస్యా పరిశీలన సందర్భంగా భారత రక్షణమంత్రి శ్రీ వి. కె కృష్ణమీనన్ ఈనెల 14 న బయలుదేరి న్యూయార్క్ వెళుతారని తెలుస్తున్నది. జూన్ 13 సాయంత్రం ఢిల్లీ నుండి బొంబాయిచేరి 14 ఉదయం న్యూయార్క్ వెళుతారు.

లేఖావళి

కుమ్మెరకు చెంటనే విద్యుత్తు సరఫరా చేయాలి

ఆర్యా!

కుమ్మెర గ్రామం మహబూబు నగరం జిల్లా విజినపల్లి బ్లాకులో చేరియున్నది. యీ గ్రామ రైతులు వ్యవసాయానికి చాలావరకు బావులపయి ఆధార పడవలసి యున్నది. మోట్ల ద్వారానే ద్వాన్ని సాగించుటవల్ల రైతులు పెక్కు కష్ట నష్టాలకు గురియగుచున్నారు. బావులు తవ్వ ఇతర నీటిపారుదల సౌకర్యాలు యీగ్రామానికి లేనందున బావులకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేయుటకు సర్వేజరుపబడింది. కాని జిల్లా పరిషత్తు అధికారులు ఇంతవరకు విద్యుచ్ఛక్తి సరఫరాకై వ్రయాన్నాలే మొదలు పెట్టలేదు సర్వేజరిపినపుడు రైతులు యెంతోసంబరపడ్డారు. కాని సర్వే జరిగి యెంతో కాలమైనా పరిషత్తువారు యీ గ్రామంపై శీతకన్ను కలిగియున్నారు. ఇప్పటికైనా జిల్లాపరిషత్తు విద్యుచ్ఛక్తి సరఫరాకు సత్వర చర్యలు తీసుకోవాలని రైతులు ఆశిస్తున్నారు-

కుమ్మెర 7, 8 గ్రామాలకు కేంద్రముగా యున్నందున యిచటి ప్రాథమిక పాఠశాలను మాధ్యమిక పాఠశ

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

18 జూన్ బుధవారం

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 పి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ బిహార్, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మజ్లిస్-ఇ-అజా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు వివరలు, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు వివరలు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్ దక్షిణ్ కా ధర్మప్రాంత్ సాహిత్య మళయాళం తే శైవ సాహిత్య ప్రవచనము (హిందీ). 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8-00 నాటిక, 8-30 ప్రస్తుత విశేషం, 8-40 దోంధూ శాస్త్రి. కుప్తా పూర్ కర్: ఖయాల్- దుర్గ, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి కిలే, 9.45 మరాఠీ అభంగ్, 10-00 దోంధూ శాస్త్రి కుప్తాపూర్కర్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 మహిళా సమాజము- స్త్రీల కార్యక్రమము, మొహర్రం పండుగ ప్రసంగము, ప్రశ్నావళి, మాటా మంతీ మంగళం, 1-30 మొహర్రంపై ప్రసంగము (తెలుగు) జాకిఖాన్, 1-50 హైదరాబాద్ ఎ వలె, 2-00 విజాల సుబ్రహ్మణ్య భాగవతర్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సంగీత రూపకముల నుండి పాటలు, వసంత సమీరము, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి కిలే), 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి కిలే), 1-30 హైదరాబాద్ వలె, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు: యండమూరి సత్యనారాయణ గారి బాలగేయాలు, సంగీతం: సుందరంపల్లి సూర్యనారాయణ మూర్తి, 7-45 లలిత సంగీతము: కె. ప్రియంవద, 8-00 నవజీవనం నాటిక- హిందీ మాతృక: దీప్ నారాయణ్ మథోలియా: తెనుగు: ఆర్. నరసింహమూర్తి, 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, కె. ప్రియంవద, 9-30 ఢిల్లీనుండి కిలే 9-50 రాగం. తానం, పల్లవి: ఆర్. కేదారనాథన్, జి.ఎస్. రఘువీరన్, వయొలిన్, ఎం. కృష్ణమూర్తి: మృదంగము, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పంటలు వచ్చేవరకూ శిస్తు బకాయి వసూళ్ళ నిలుపుదల

ఖమ్మం జిల్లా కాంగ్రెసు కార్యదర్శి విజ్ఞప్తి

ఖమ్మం జూన్ 11

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా దిగువ ప్రకటనచేస్తూ వున్నారు:

"ఇటీవల ప్రభుత్వం వారు శిస్తు బకాయి వసూళ్ళు సత్వరమే జరిపించవలసినదిగా అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు పంపినట్లు తెలుస్తున్నది. ఈ ఆదేశాన్ని పురస్కరించుకొని ఖమ్మంలో జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక నిర్బంధిని కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం గ్రామాలలో రైతులు వ్యవసాయ పనులలో మొదతెరిపిలేకుండా పూర్తిగా నిమగ్నమై వున్నారు. అందులో వ్యవసాయపు పెట్టుబడులకింద కూడా కొంతసొమ్మును వెచ్చించవలసి వుంటుంది. ఈకారణంగా పలువురు శిస్తుబకాయాలు కట్టవలసివున్న రైతులు ఇబ్బందులకు లోనవుతున్నారు. ఇదే సందర్భంలో అధికారులు రైతులను బకాయిలు చెల్లించుమని ఒత్తిడి చేస్తూండటంవల్ల రైతు చెల్లించుటకు చాలా యిబ్బంది పడవలసి వస్తున్నది. సన్నకారు రైతులకు ఇందువల్ల ఎంతో యిబ్బంది కలుగుతున్నది.

ప్రభుత్వంవారు ఎంతో కాలంబట్టి పేరుకువస్తున్న బకాయిలను రైతులనుండి తప్పకుండా రాబట్టుకోవలసిందే. కాని వ్యవసాయపు పనులు ముమ్మరంగా సాగుతూన్న పరిస్థితులలో వసూళ్ళకు పూనుకోకుండా పంటలు వచ్చేవరకూ అవకాశం యిచ్చి, ఆ తరువాత వసూళ్ళకు పూనుకుంటే కార్యక్రమం దిగ్విజయంగా సునాయాసంగా పూర్తికాగలదు.

కావున ప్రభుత్వంవారు తప్పకుండా ఈ విషయమై ప్రత్యేకంగా పరిశీలన జరిపి బకాయి వసూళ్ళను కొంతకాలమువరకు నిలిపివేస్తారని ఆశిస్తున్నాను."

పామర్రు వార్తలు

కారు ప్రమాదం

పామర్రు, జూన్ 11

ఇటీవల పామర్రులో కొత్తవంతెన నిర్మించారు. వంతెన సమీపంలో నేరుగు రెండుగజాలు ఎత్తున గోడ్లు వేశారు. ఈ మధ్య హైదరాబాద్ నుంచి అయ్యంకి వెళ్ళుతున్న చిన్నకారు యెదురుగా వస్తున్న బస్సునుతప్పుకోబోయి రోడ్డు మీదనుంచి క్రిందపడి పూర్తిగా చెడిపోయింది. అద్దాలు ముక్కముక్కలు అయినాయి. డ్రైవరుతో పాటు కారులోవున్న మరో ఇరువురికి దెబ్బలు తగిలాయి

అగ్ని ప్రమాదము

ఇటీవల పామర్రులో రెండు గడ్డివాములు తగులబడిపోయి, చాలానష్టము కలిగింది.

పశు ప్రదర్శనం

ఇటీవల తెనాలిలో జరిగిన శ్రీ వేంకటేశ్వర పశు ప్రదర్శనంలో ఉరుటూరు గ్రామ రైతువులు శ్రీ నిమ్మగడ్డ వెంకటరవీంద్రకుమార్ గిత్త బండ లాగడంలో ఉత్తమ బహుమతిని పొందిండి. పామర్రులో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి ఆగిత్తచే ప్రదక్షిణం చేయించారు.

ఆంధ్రరత్న జయంతి

భారతీసమితి ఆధ్వర్యమున శ్రీ దక్షత్రేయ విద్యాలయంలో ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 78 వ జన్మదినోత్సవం జరిగింది.

శ్రీ కోగంటి దుర్గామల్లిఖార్జునరావు సభకు అధ్యక్షత వహించారు. గోపాలకృష్ణయ్య దేశభక్తులు, దైవభక్తులు. చెరసాలలో ఉన్నప్పుడుకూడ గజేంద్రమోక్షం పారాయణంచేస్తుండేవారు అని శ్రీయుతులు టి. వీరాంజనేయులు, కాగంటి శరభయ్య కొనియాడారు.

శ్రీ కొత్త భావయ్య చౌదరి జన్మదినోత్సవము

ఈనెల 2 వ తేదీన సాయంత్రము భారతీసమితి ఆధ్వర్యమున విమర్శకాగ్రేసర శ్రీ కొత్త భావయ్య చౌదరి జన్మదినోత్సవం జరిగింది. శ్రీ కాగంటి శరభయ్య సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కొత్త భావయ్య చౌదరి అనేక శతకములను నాటకములను చరిత్రలను ఖండకావ్యములను వ్రాశారు. వారు నిరంతరం భాషాసేవ చేస్తున్నారని శ్రీయుతులు కోగంటి దుర్గామల్లిఖార్జునరావు, టి. వీరాంజనేయులు ప్రసంగించారు

వడ్రంగి పారిశ్రామిక సహకార సంస్థ ప్రారంభోత్సవం

తెల్లంపల్లి, జూన్ 11

తెల్లంపల్లి వడ్రంగి వృత్తి పారిశ్రామిక సహకార సంస్థ ప్రారంభోత్సవం యీనెల 7న ఆదిలాబాదు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు, ఆసిఫాబాదు పంచాయతి సమితి అధ్యక్షులైన శ్రీ రాంచంద్రరావు అన్నాజిచే జరుపబడినది. సమావేశములో తెల్లంపల్లి మండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ డి. పాపిరెడ్డి ఆదిలాబాదు జిల్లా శిల్పి పారిశ్రామిక సంఘ అధ్యక్షులు, తెల్లంపల్లి మండల కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులైన శ్రీ కె. రాజశేఖరాచారి జిల్లా పరిషత్ మెంబర్ సాహెబి, దొరస్వామి, కర్రపనిచేయు కార్మికుల పరిస్థితులపై సంఘ అభివృద్ధి సమస్యలన్నింటిపై విపులముగా ఉపన్యసించిరి. తర్వాత శ్రీ రాంచంద్రరావు అన్నాజి సంఘీయులు ఐక్యతతో నిజాయితీతో పాటుబడుటకు దీక్ష వహించి కృషిచేయుచు సమితి సహకారము పొందవచ్చునన్నారు. పిమ్మట సంఘ అధ్యక్షులు అన్నం అత్మయ్య వందనములతో సమావేశం ముగించబడి తేనీటి విందుతో సమాప్తమైనది.

జిల్లా హిందీ ప్రచారసభ నూతన కార్యవర్గం

వరంగల్, జూన్ 10

హిందీప్రచారసభ హైదరాబాదు క్రొత్తనియమావళిననుసరించి వరంగల్ జిల్లా సమితి ఎన్నికలు శ్రీ బి. హనుమంతరావు అధ్యక్షతన (మహబూబియా హైస్కూలు భవనములో) జిల్లాలోని కేంద్రీయవస్థాపకులు, స్థానిక కార్యకర్తలు యీనెల 8 న సమావేశమై ఈ దిగువ పేర్కొనబడిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగెను.

అధ్యక్షులు: శ్రీ ఇ. మధుసూదనరావు ఎం.సి., కార్యదర్శి: శ్రీ సి. లక్ష్మణదేవు, జిల్లాప్రతినిధి: శ్రీ రాజవీర్ ఆర్య, సభ్యులు:- శ్రీయుతులు వై. రాజమౌళి, సత్యప్రకాశ్, వి-నరహరిస్వామి యం. యన్. రంగాచార్యులు, వి. సూర్యనారాయణరావు, ఎ. సత్యనారాయణ, టి వెంకటేశ్వరస్వామి, కె వైకుంఠము.

జంటనగరాల కేంద్రగంధాలయము

హిమాయత్‌నగరులోని 8-6-106 ఇంటినుండి 8-6-109 ఇంటికి (డా॥ జబ్బారు బిల్డింగ్) మార్చబడినది. ఈగ్రంథాలయం ప్రతిబుధవారం మూసి ఉంటుంది. మామూలుగా ఉదయం 8-11, సాయంత్రం 6-8 ల మధ్య తెరిచి ఉంటుంది.

కందుకూరి, రఘుపతి వెంకటరత్నం నాయుడుగార్లు

కాకినాడ వర్ధంతి సభలో సంస్మరణ

కాకినాడ, జూన్ 11

బ్రహ్మశ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడు నవ్యాంధ్ర యుగ నిర్మాతలైన దివ్యమూర్తులు సంస్కారోద్యమానికి మార్గదర్శకులు, తేజోవంతమైనఆధ్యాత్మిక శక్తిసంపన్నులు; పంతులుగారు ఆంధ్ర భాషలోను నాయుడుగారు ఆంగ్ల భాషలోను గడిదేరిన వారు. ఇరువురూ అధ్యాపకులే ఇరువురూ ఆచార్యులే ఆకారమునందు విభిన్నమైన పోకడలున్నా, ఆశయాలు ఆదర్శాలు, పోకిలకు మాత్రం ఒక్కటే ఉభయులూ ఆశయాల ఆచరణ గమ్యం కూడ ఒక్కటే దీనజన బాంధవులైన యీ పుణ్యమూర్తుల పుణ్య సంస్మరణవల్ల మన మందరం పునీతులంకాగలం అని వీరి వర్ధంతి మహోత్సవ కార్యక్రమత వహించిన ఆంధ్ర కళాపరిషత్ అధ్యక్షులు శ్రీ రోళ్ళ సీతారామయ్య నాయుడు వెల్లడించారు.

కాకినాడ ఆంధ్రకళాపరిషత్ ప్రధాన కార్యదర్శి "కళాదర్శక" రమణశ్రీ కార్యకర్తగా స్థానికదివ్యజ్ఞానసమాజం మరియు ఆంధ్రకళాపరిషత్తు వారల సంయుక్తాధ్యక్షత్వాన గత నెల 27 వ తేదీన గౌతమలాడ్జిలో ఈసభ ఏర్పాటు కాబడింది. దివ్యజ్ఞాన సమాజ కార్యదర్శి శ్రీ పప్పూరి రామచంద్రన్ పరిచయ వాక్యాలు చెప్పారు. దివ్యజ్ఞానసభ్యులచే ప్రార్థన గావింపబడింది.

బ్రహ్మోపాసన సమాజ ప్రధాన కార్యకర్త శ్రీ శారకం ప్రారంభోపన్యాసం గావించారు. కందుకూరి, రఘుపతిగారల ఆశయ సమైక్యతను సవిస్తరించారు పంతులుగారి సతీమణి రాజ్యలక్ష్మమ్మగారేలేక పోతే పంతులుగారి జీవితచరిత్రగతి యింకోవంధాన పరిగమించేదని ఋజువు చేశారు. అమర జీవులైన పంతులు నాయుడుగార్ల జీవితాలనుండి అనేక మహత్తర సన్నివేశాలను సోదాహరణంగా పేర్కొంటూ మహోపన్యాసంచేశారు. వారి ఉభయుల పవిత్రాత్మకు తమ విక్ష్యంజలులను సమర్పించారు.

స్థానిక న్యాయవాది శ్రీమాన్ కొమాండూరి శరభోపం, శ్రీనాయుడుగారిని పంతులుగారిని నిత్యం తమ హరిజన బాలికా వసతి గృహమందు స్మరణచేసికొంటూనే ఉంటామని వాక్రుచ్చారు. "నాయుడుగారిని స్మరించకుండ పంతులుగారిగూర్చియు, పంతులుగారిని స్మరించకుండగా నాయుడుగారి గూర్చియు తలంచనే లేము; తమ ప్రదేపక ఆత్మశక్తి, తపోబలాన్ని ధారవోసి, సంఘములోని దుర్స్థితిని దురవస్థాసాల్ని నిర్మూలించిన మహాపురుషులు శ్రీ నాయుడు శ్రీ పంతులు" అని శ్రీ కామబుషి సత్యనారాయణవర్మగారు ఉద్ఘాటించారు.

గుంటూరు క్రిస్టియన్ కాలేజి తెలుగు భాషాధ్యాపకులు శ్రీ స్ఫూర్తి శ్రీ కందుకూరి వారి సాహిత్య సృష్టిపై సింహావలోకంచేస్తూ సవిమర్శకమైన ఉపన్యాసాన్ని గావించారు. ప్రజోపయోగమైన సాహిత్యాన్ని, పండితాదరణీయమైన గ్రంథరచనమాచేసిన ప్రతిభ శ్రీ వీరేశలింగంపంతులుగారికే దక్కిందని శ్రీ స్ఫూర్తి శ్రీ విశదీకరించారు.

ఆంధ్రా యూనివర్సిటీ లెక్చరర్ శ్రీ బి. వి. యస్- పాత్రుడు కందుకూరి, రఘుపతి మహామనీషుల త్యాగనిరతిని, సేవాతత్పరతను, ప్రతిభను వివరిస్తూ వారి ఉభయుల జీవితాలు సంఘ శ్రేయస్సుకు అంకితమయ్యాయని వివరించారు. తమ సహజమయిన వాక్ప్రవాహములో అలలమాదిరి అనేక అంశాలను అత్యంత గంభీరంగా వ్యక్తం చేశారు శ్రీ పాత్రుడుగారు. గౌతమిహాస్టల్ సూపరింటెండెంటు శ్రీ మోతా మిరయ్య తమకు శ్రీ నాయుడుగారితో గల శిష్యసంబంధాన్ని ఎరుకచేసి, దీనులపాలిటి కల్పవృక్షం తమ గురువర్యులయిన నాయుడుగారేనని నుడివారు.

ఆంధ్రకళా పరిషత్ కవులు అమరమూర్తులకు కవితా నీరాజనాలను నివేదించారు. శ్రీ చేబోలు చిన్మయ బ్రహ్మముగారు రచించిన కందుకూరి ప్రశస్తిలోని పద్యాలను "కళాదర్శక" రమణశ్రీ పఠించారు. గురుదేవులైన బ్రహ్మర్షి నాయుడు గారిపై శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు రచించిన పద్యాలను. విద్వాన్ పాలెపు వెంకటరత్నం గానంచేశారు వారు రచించిన కందుకూరి రఘుపతి ప్రశంసాగేయాలను పరిషత్ సభ్యుడు శ్రీ విప్పర్తి సరస్వతీశాపు హృదయంగమంగా పాడారు.

శ్రీ నాయుడుగారు దివంగతులయిన మే 26 పంతులుగారు దివంగతులయిన మే 27 తేదీలు చరిత్రలో మరువనవి. వారి సంస్మరణంవల్ల నేడు పర్వదినముగా ఆంధ్రావని ఆనందిస్తుంది- అని వర్ధంతి సభా ఉత్తరాధ్యక్షులయిన శ్రీ కంభంపాటి రామశాస్త్రి (ఇరకం) చాల హృదయావేశంతో ప్రసంగించారు.

మహాపురుషుల గూర్చి విని తెలిసికొన్న విషయాలను మననం చేసికొంటూ వ్యక్తివ్యక్తి వాటిని ఆచరించినవారే దివంగతులయిన వారి పవిత్రాత్ములకు శాంతి చేకూరగలదని వాక్రుచ్చి, గౌతమలాడ్జి కార్యదర్శి శ్రీ పప్పూరి రామచంద్రన్ వందన సమర్పణ గావించారు.

8 వ సంయుక్త వారం

వరలక్ష్మి పిక్చర్స్ వారి

దక్షయజ్ఞం

(తెలుగు)

కా॥ ఎన్.టి. రామారావు, దేవిక, ఎస్ వి రంగారావు, కన్నాంబ, వాగయ్య, బాలకృష్ణ, పద్మనాభం, రాజశ్రీ, మీనాకుమారి.

సాగర్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

లక్ష్మి- వరంగల్

శశిమహల్- రాయ్‌చూర్.

తెలంగాణ తూర్పు ఉపాధ్యాయ నియోజక వర్గానికి 4 నామినేషన్లు

వరంగల్, జూన్ 11

తెలంగాణా తూర్పు ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసన మండలి ఉపయెన్నికకు శ్రీయుతులు పి. నరసింగరావు, డా॥ టి.ఎస్. మూర్తి, కె సుందర రామారావు నాగేందర్ రావు నామినేషన్లను దాఖలుచేశారు

శ్రీ కె. వి. నారాయణరెడ్డి శాసన సభకు యెన్నికైనందున మండలికి రాజీనామా నిచ్చారు. అందువల్ల ఈ ఉపయెన్నిక జరుగుచున్నది. శ్రీ పి నరసింగరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధికార అభ్యర్థిగా నిర్ణయించింది. కాని చాలామంది ఉపాధ్యాయులు వీరు ఉపాధ్యాయ వర్గానికి చెందిన వారుకారని వ్యతిరేకిస్తున్నారు.

ఢిల్లీలో వడగాల్పు 6 గురి మృతి

న్యూఢిల్లీ, జూన్ 11

ఢిల్లీ నగరంలో గడచిన వారుగు దినాలుగా వడగాల్పులధికమయ్యాయి. ఈ వడగాలికి ఒకరు మరణించారు. వడతగిలి అస్వస్థులైనవారు మొత్తం 84 గురు ఆసుపత్రిల్లో చేర్పబడ్డారు.

జూన్ నుండి యీ వడగాల్పులవల్ల ప్రాణాలు కోల్పోయినవారు అర్గురు అన్నట్లు వివిధ ఆసుపత్రులనుండి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది ఈ అత్యధికోష్ణతమరో రెండు దినాలు ఉండవచ్చునట.



అంబర్‌పేట కసాయిశాల రమ్మన్‌పురాకు తరలింపు

హైదరాబాద్, జూన్ 11

కసాయి వ్యాపారం శేంద్రీకరణ పథకంక్రింద అంబర్‌పేటలోని కసాయిశాలను రమ్మన్ పురాకు తరలించుటకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ నిశ్చయించింది.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఫస్మాక్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జూన్ 11

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుంటలు బియ్యం	55-00 58 00
గుజ్జులు	60-00 61 00
నెం. 19 నెంబర్లు	62.00 67-00
కొడ్డు బియ్యం	47 00 51 00
కర్రకులు	50-00 52 00
జానకరాంలు	54.00 58 00
బంగారు తీగెలు	64-00 67.00
గొల్లెబియ్యం	42.00 46-00
24 నెంబర్లు	64 00 67-00
ఎన్.కె.కె. బియ్యం	68-00 65-00
కొత్తసాంబర్లు	66.00 78-00
పాతసాంబర్లు	85-00 94-00
కుసుమ బియ్యం	58-00 59-00
పచ్చజొన్నలు	39-00 40-50
చట్టిజొన్నలు	39 50 42 00
తెల్లజొన్నలు	48-00 50-00
పసుపు	160-00 161-00
కందులు పెద్దవి	50-00 53.40
కందులు చిన్నవి	44-50 47-50
మినుములు	76 00 79-00
సెనగలు	44-00 46 50
పెసలు	50-00 52.00
ఉలవలు	28-50 31-00
వెల్లం	44-00 51-00
మిరపకాయలు	165.00 245-00
చింతపండు	84-00 90-00
వుల్లిగడ్డ	16.00 19-00
యెల్లిగడ్డ	8-00 92.00
తెల్లనువ్వులు	110-00 195-00
ఆముదాలు	60-00 61-00
ధనియాలు	62 00 68-00
కుసుమలు	54 00 57 00
ఇలాతిపల్లు పెద్దది	102-00 108-00
ఇలాతిపల్లు సం॥ 18	69 00 78- 0
జన్నిగోధుమలు	59-00 67 00
శర్బతి గోధుమలు	55 00 64-00
పత్తిగింజలు	25 00 4 -00
కందిపప్పు పెద్దది	72.00 74-00
కందిపప్పు చిన్నది.	64 00 66-00
సెనగపప్పు	54.00 57-00
మినుపపప్పు	108-00 110-00
పెసరపప్పు	78.00 75-00
పల్కునూనె 10 కిలో	18-19 18-25
కిల్నీపిండి	24-50 24-75

దినిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

ఖైరతాబాద్, హైదరాబాద్

టెండరు

7.50 000 నెంబర్ల టిన్ను సీళ్లను సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు మేనేజింగ్ డైరెక్టరు నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, పోస్టు బాక్స్ నెం. 1, ఖైరతాబాద్, హైదరాబాద్ (ఆం. ప్ర) వారి పేరటికి కోరబడుచున్నవి. సదరు టెండర్లు పై వారికి 28-6-1962 తేదీ సా॥ 4-00 గంటల వరకు అందునట్లు పంపవలెను. టెండర్లకు ఎర్నెస్టు పైకము క్రింద రు. 500/- సర్టిఫైడ్ చెక్కుగాని లేక మా అకౌంట్సు డిపార్టుమెంటు వారిచే ఇవ్వబడిన డ్యాష్‌మణి రిసీట్ గాని జతపరచి పంపవలెను. మచ్చు టిన్ను సీలు మా హెడ్ ఆఫీసులో తనిఖీ చేయవచ్చును.

సం॥ × × ×

పర్చేజ్ ఆఫీసర్

దినిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

పోస్టుబాక్స్ నెం. 1, ఖైరతాబాద్,

హైదరాబాదు- (ఆం. ప్ర)

వైశ్యవిద్యార్థి వసతిగృహము

హైదరాబాదు వైశ్యవిద్యార్థి వసతిగృహము జూలై 1 వ తేదీ నుంచి, తిరిగి ప్రారంభిస్తారు. వసతిగృహములో చేరదలచిన విద్యార్థులు దరఖాస్తు ఫారంతో పాటు 5 రూపాయలు రుసుము జూన్ 30 తేదీ లోగా పంపవలెను. జంటనగరాలలో వేరే వుండి చదువుకుంటున్న పేద వైశ్య విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు కూడా యిస్తారు. ఈ సహాయంకోరేవారు "వైశ్య విద్యార్థి వసతిగృహము కార్యదర్శి కాచీగూడ స్టేషన్‌రోడ్డు, హైదరాబాదు" చిరునామాకు జూన్ 30 లోగా దరఖాస్తు పంపవలెనని కార్యదర్శి ప్రకటిస్తూన్నారు.

16 వ సంయుక్త వారం!

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ



రీగల్ రాహత్‌మహల్

ఖైరతాబాద్ ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30.

8 వ వారం: మార్కండేయ- వరంగల్

మరియు శ్రీ వెంకటలక్ష్మి- ఖమ్మం తీరంబాజ్- కరీంనగర్

—పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

శాస్త్రీయమైన సంగీతమునిచ్చే నిపుణులు: శంకర్ జైకిషన్.

ప్రకాష్ పిక్చర్స్:

హరియాలీ- ఔర్- రాస్తా

దర్శకత్వం: విజయభట్.

నిర్మాణం: శంకర్ భాయ్‌భట్

తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.

బసంత్ హైదరాబాద్ ఫోన్: 84472

ప్యారడైజ్ సికింద్రాబాద్ ఫోన్: 72964

ఆటలు: 8-15, 6-15, 9-30.

ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

అపూర్వ ఆరోగ్యానికి ఆనందమైన చమత్కారము

స్వస్తిక్ మెడిసినల్ కేస్టరాయిలు

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి



రెండు బాల్ బేరింగులు

ఉషా పంకాల మన్నికను ద్విగుణీకృతము చేయును

మీరు సీలింగు పంకాను కొనేటప్పుడు దానికి రెండు బాల్ బేరింగులు ఉన్నదని రూఢి చేసుకోండి.

- రెండు బాల్ బేరింగులు నిశ్శబ్దముగా పనిచేయుటలో సాయపడును.
- రెండు బాల్ బేరింగులంటే చిరకాలపు మన్నిక

ఉషా

నేడమ్మబడు అత్యంత ప్రసిద్ధమైన పంకా

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా.

JE 45 TEL

ఏజంట్లు:

(1) మెసర్స్: ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్., 67-3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

(2) మెసర్స్: నథూలాల్ జి, 67/ఎ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

14-6-62 (గురువారము) గొప్ప విడుదల

జనతా పిక్చర్స్ వారి:

పరివర్తన (తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, యన్. టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి, బాలసరస్వతి.

సాగర్- హైదరాబాద్

రోజు 3 ఆటలు: 8-00, 6-15, 9-30 గం॥

(BAHAR)

14 వ సంయుక్త వారం

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీనివాస్ వరంగల్ — అశోక్ నిజామాబాద్

శ్రీ ఫిల్మ్స్ విడుదల.

15-6-62 మధ్యాహ్నం 2-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

40 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన గొప్ప చిత్రం! లండన్‌లో ప్రంటుచేయబడిన పూర్తి వంచరంగుల చిత్రం

దేవి ఫిలింసు సమర్పించు

మురిపించే మువ్వలు

ఫుల్ టెక్నికలర్ చిత్రం (లండన్)

నిర్మాత దర్శకుడు: యం. వి. రామన్

తారలు: * సావిత్రి, * జెమినిగణేశన్, * కుచలకుమారి, * కుమారి కమల, * సారంగపాణి.

దీపక్ మహల్ హైదరాబాద్ — చిత్రా సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

—నవయుగ విడుదల.

నేడే చూడండి! పురజనుల కోర్కెపై

రాష్ట్రపతి బహుమతి పొందిన ఉత్తమ చిత్రం నేటి నుండి పునఃప్రదర్శన

నవశక్తి వారి:

మాయింటిమహాలక్ష్మి

డైరెక్షన్:- రామినీడు.

తా: జమున, గుమ్మడి, రమణారెడ్డి, హరనాథ్.

దీపక్ మహల్- హైదరాబాద్.

ఆటలు: 6-00 మరియు 9-30.

—నవయుగ రిలీజ్.

Edited Printed and Published by N Narotham Reddy M A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A P

భువనగిరి ఆస్పత్రి పరిశీలన

భువనగిరి, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ మెడికల్ డైరెక్టర్ తనతో సంఘములు ఈనెల 7వ తేదీన భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించుటకు వచ్చారు. శ్రీ తులసీదాస్ (జిల్లా మెడికల్ ఆఫీసర్) స్థానిక ఆస్పత్రి డాక్టర్ శ్రీ రామకోటేశ్వరరావు ఈ పరిశీలక బృందమునకు ఆస్పత్రి విషయములు, రోగులసంఖ్య, యితర విషయములు వివరించారు. అన్ని వసతులు జాగున్నవి. కాని స్త్రీలప్రసూతి శాలలో లేడీడాక్టర్ లేని కొరతయే ఉన్నది. ఈకొరత అతిత్వరలో తీర్చగలందులకు పరిశీలకబృందాన్ని స్థానిక ప్రజలు కోరినట్లు తెలియుచున్నది.

...—

వెండి, బంగారు ధరలు

సముద్రాల లక్ష్మీనరసింహయ్య

ఫోన్ నెం. 4890

హైదరాబాద్, జూన్ 7

బంగారం 10 గ్రాం	125-00
అశోక్ చిప్	125-25
నవరసు	98-00
వెండి (100)	216-00
వెండిచిల్లర	20-20

జూన్ 12, 14 తేది.

మ॥ 2-30 గం.

ప్రత్యేక మ్యాట్నీలు

బలేబావ (తెలుగు)

తా: జగ్గయ్య, జానకి, రేలంగి, గిరిజ.

కమల్ టాకీస్ బాదర్‌ఘాట్

ఫోన్ నెం: 5886.

నేటి రాత్రి

మహిళల్లారా!

గుండమ్మ చిత్రం చూడండి

కాని ఆమె చేసినట్లు చేయకండి.

విజయా వారి:

గుండమ్మ కథ (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.

నిర్మాతలు: నాగిరెడ్డి మరియు చక్రపాణి.

ప్రభాత్- హైదరాబాద్

ఆటలు: 8-00, 6-15, 9-30.

అలంకార్- సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30.

రామా వరంగల్ — మోహన్ నిజామాబాద్

—విజయ విడుదల.

నత్తలు, సముద్రపు నాచుఉత్తమ ఆహారం

రోదసీ యానానికి చెందిన విచిత్ర ప్రయోగాలు

మాస్కో, జూన్ 11

ఒక యువ తిసోవియట్ డాక్టర్ రోదసీ యాన నౌకకు విశ్వ ప్రమాణంలో గల ఒక అరలో వారంరోజుల పాటు సముద్రపునాచు, నత్తలతో కూడిన "నికృష్టపు" ఆహారంతో గడిపారు. పట్టభద్రానంతర పరిశోధనలను జరుపుతున్న వి. ఐ. దనిలైకో యీ ప్రయోగాన్ని జరిపారు. భవిష్యత్తులో రోదసీయాన సమయంలో అతికొద్ది నివాసస్థలంలో, యే కాలగాయుడే మానవుడి శారీరక, మానసిక పరిస్థితి యెలాగుంటుందో తెలుసుకోటానికే ఆయన యీ ప్రయోగాన్ని జరిపి చూచారు.

దనిలైకో 70 ఘనపు అడుగుల స్థలం గల వర్తుల స్తంభాకారపు అరలో మూతవేసుకొని మొట్టమొదటిసారి మూడురోజులపాటు గడిపారు.

ప్రతినాలుగు గంటలకొకపారి ఆయన తానుఉన్న అరలో బొగ్గుపులుసు వాయువు, ప్రాణవాయువు యేప్రమాణంలో ఉన్నాయో పరిశీలిస్తూ వచ్చారు. ప్రతి రెండుగంటలకొకసారి తాపక్రమం, సాంద్రత యెలాగున్నాయో కొలిచేవారు, తన గుండె యెన్నిసార్లు కొట్టుకుంటుందో, రక్తపుపోటు యేవిధంగా ఉన్నదో పరిశీలించేవారు.

రెండవతడవ దనిలైకో వారం రోజులపాటు-అనగా చంద్రమండలం చుట్టూ రోదసీనౌకలో పయనించి తిరిగి భూమికి రావటానికి పట్టేటంత కాలం-మూయబడిన అరలోగడిపారు. ఈ సమయంలో అతనిమిత్రులు ఒక కంతలోంచి అతని పరిస్థితిని రాత్రింబగళ్లు జాగ్రత్తగా పరిశీలిస్తూవచ్చారు. ఈ తడవ జరిపిన ప్రయోగం కూడా విజయవంతమయింది.

రోదసీనౌకలో పయనించేవారికి "క్లోరిల్లా" అనే సముద్రపు నాచు ఆహారంగా బాగా ఉపయోగపడుతుంది. ఇది ఏకకణ సస్యజాతికి చెందినది నీటిగుంటల్లో కనబడే నాచులాగా ఉంటుంది.

క్లోరిల్లాలో సమృద్ధికరగా మాంస కృత్తులూ, కొవ్వు పదార్థమూ ఉంటాయి. దానిని నాటువెయ్యటం గానీ, కోతకొయ్యటంగానీ అవసరం ఉండదు రిజర్‌వాయర్‌లోని నీటి మీదినుంచి తీసుకోవటమే తరువాయి. క్లోరిల్లా తరితగతిని పెరుగుతుంది. అదిఇరవైనాలుగు గంటల్లో అరులేదా పదురెట్లు పెరుగుతుంది. ఒక చదరపు గజం విస్తీర్ణంలో ఎనిమిది పౌన్లక్లోరిల్లా పండుతుంది. కాబట్టి క్లోరిల్లాలో విటమిన్ "సి" నిమ్మకాయల్లో ఉన్నంతగా ఉంటుంది.

కాని వీటన్నిటికంటే ముఖ్యమైన విషయం యేమిటంటే క్లోరిల్లా తక్కిన సస్యజాతికంటె యక్కువగా బొగ్గుపులుసు వాయువు స్థానంలో ప్రాణవాయువును అందజేయగలుగుతుంది. పదిపౌన్ల కాబ్రాక్లోరిల్లా ఒక మనిషికి కావలసినంత ప్రాణవాయువును యివ్వగలుగుతుంది

దనిలైకో అరలో ఉండగా క్లోరిల్లాతో తయారుచేసిన అంజలి లాంటిపదార్థాన్ని ఆహారంగా ఉపయోగించారు. అదితినటానికి రుచిగానే ఉంటుందని ఆయన అంటున్నారు.

కాని రోదసీయానసమయం ఆహార సమస్య ఒక్క క్లోరిల్లాతోనే పరిష్కారం కాలేదు. మానవునికి జంతుమాంస కృత్తులుగూడా అవసరం. కాని రోదసీనౌకపైన యెలాంటిజంతువులను పెంచటం సాధ్యమౌతుంది?

దనిలైకో అభిప్రాయాలతో ఉత్తేజితుడైన ప్రొఫెసర్ ఎన్. ఎన్. నిరోతినీ, ఇందుకుపైన గుల్లలు లేని నత్తలు ఉపయోగపడుతాయేమోనని పరిశీలించటానికి నిర్ణయించుకొన్నారు.

ఇందుకోసం ఆయన ఎన్నుకొన్న నత్తలలో ఉత్తమరకానికి చెందిన మాంసంలో లాగానే 20 శాతంమాంస కృత్తులుంటాయి. ఈరకం నత్తగుల్లను మధ్యధరా సముద్రదేశాల ప్రజలు యెంతో మక్కువతో తింటారు.

ఈ నత్తలను పెంచటము యేమంత పెద్దసమస్యకాదు. రోదసీయానానికి బయలుదేరేముందు వీటిగుడ్లను వెంట తీసుకొనివెళ్ళి అవసరమైనప్పుడల్లా వాటిని పొదిగించుకోవచ్చును-

ప్రొఫెసర్ నిరోదివిన్ ఒకచక్కని సూచనను చేశారు. ఈ నత్తలకు కుక్కగొడుగులను ఆహారముగా వినియోగించవచ్చు నన్నారాయన.

కుక్కగొడుగులు చాలా రుచికరముగా ఉంటాయి. వాటిలో మంచి పోషకపదార్థాలు కూడా ఉంటాయి. అవి త్వరితగతిని పెరుగుతాయి.

కుక్కగొడుగులపై గొడుగులాంటి వాటిని రోదసీ యాత్రికుడు ఆహారముగా ఉపయోగించవచ్చును. వాటి తొడిమలను నత్తలకు వేసి వాటిని పెంచవచ్చును.

గుంటూరు పురోభివృద్ధికి మాస్టర్‌ప్లాన్

తయారుచేయబడుతోందని

మున్సిపల్ కమిషనర్ ప్రకటన

గుంటూరు, జూన్ 11

పట్టణాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయుటకై నిర్దేశించిన మాస్టర్ ప్లాన్ రూపొందించుటలో గుంటూరు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ శాఖనిమగ్నమై ఉన్నది. ఈ ప్లాన్‌లో గుంటూరుకు మూడు మైళ్ళలోపల వున్న 8 గ్రామాలు కూడా చేర్చబడ్డాయని స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీ బి. సూర్యనారాయణరావు నిన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

నగరంలో మంచినీరు సరఫరా కాకుండావున్నప్రాంతాలలో మెయిన్ పైపులైనులు వేయుటకై 18 లక్షల రూపాయలు అప్పుగా యివ్వవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని మున్సిపాలిటీ కోరిందని ఆయన చెప్పారు. ఊరిలో యిప్పుడున్న రోడ్లను అభివృద్ధి చేయుటకు కొత్తరోడ్లను నిర్మించుటకు రూ. 2 లక్షల 60 వేలు హెచ్చించబడతాయని, ఆయన తెలిపారు. మురుగు పారుదల పథకంగురించి "కమీషనర్" ప్రస్తావించి యీ పథకాన్ని చురుకుగా అమలు జరుపుటకు పబ్లిక్ హెల్త్ సూపరింటెండింగ్ యింజనీరు కార్యాలయం గుంటూరుకుతరలించబడిందని రూ. 11 లక్షలు విలువగల పైపుసామగ్రి కొనుడు చేయుటకు చెందర్లు విలువబడ్డాయని అన్నారు.

సీలేజి ఫారం నిర్మించుటకై బుడంపాడు గ్రామంవద్ద 875 యకరాల భూమిని సేకరించటంజరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రీ సూర్యనారాయణరావు పేర్కొన్నారు.

—

కరువు పైజిల్లాల కృషి సర్వే

హైదరాబాదు లోకల్ లైబ్రరీ అథారిటీ నిర్ణయం

హైదరాబాదు, జూన్ 11

జంటనగరాలలో గవర్నమెంటు పబ్లిక్ లైబ్రరీలు అధిక సంఖ్యలో వున్నాయి. 1960వ సంవత్సరపుఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీలచట్టం అమలులోకివచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తముగా ప్రతిజిల్లా ముఖ్యపట్నంలోను హైదరాబాదు (జంటనగరాల)లోను కేంద్ర గ్రంథాలయాలు నెలకొల్పబడ్డాయి. ఈ కేంద్ర గ్రంథాలయాల యాజమాన్యాన శాఖా గ్రంథాలయాలు, బుక్ డిపాజిట్ కేంద్రాలు ప్రారంభించబడ్డాయి.

హైదరాబాదు సికింద్రాబాదులోకల్ లైబ్రరీ అథారిటీ జంటనగరాలలోని లయిబ్రరీ సర్వీసును అభివృద్ధి చేయుటకై ఒక సమగ్ర ప్రణాళికను నిర్వహించ సంకల్పించింది. ఈ ప్రణాళికను రూపొందించుటకుముందు జంటనగరాలలోని గ్రంథాలయాలుచేస్తున్న కృషికి సంబంధించిన భోగట్టాను సేకరించుటవల్ల ప్రయోజన ముండగలదన్న అభిప్రాయంతో లైబ్రరీ సర్వీస్ సర్వే జరుపుటకై స్థానికగ్రంథాలయాలన్నింటికి ఒక ప్రశ్నావళిని తెలుగు ఉర్దూ భాషలలో విడుదలచేస్తూ ఇందు కోరిన సమాచారానికి సంబంధించిన పూర్తి వివరాలనుయిస్తూ దానిని హైదరాబాదు హిమాయత్‌నగర్‌లోని 8-6-199 యింటిలోవున్న సిటీసెంట్రల్ లైబ్రరికి జూలై 31 లోపల పంపాలని లోకల్ లైబ్రరీ అథారిటీ లైబ్రరీలకు విజ్ఞప్తి చేసింది. తెలుగు ఉర్దూ భాషలలో యీ ప్రశ్నావళి పత్రాలు అందుబాటులో వుంచబడినవి. వీటిని పొందని వారు కేంద్ర గ్రంథాలయ భాండాగారివద్ద పొందవచ్చునని విజ్ఞప్తిలో తెలుపబడినది.

—

చిన్న పత్రికల సర్క్యులేషన్ వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 11

రోజుకు రెండువేలు అంతకుతక్కువ ప్రతులు సర్క్యులేషన్‌గల వార్తాపత్రికలు 1961 సర్క్యులేషన్ క్లెయిముకై చార్టెర్డు అకౌంటెంట్ సర్టిఫికెట్‌ను పొందువరచవలసిన అవసరము లేదు. ఇట్టి చిన్నపత్రికలు న్యూస్ ప్రింటుకోటాకై తమసర్క్యులేషన్ వివరాలు తెలుపుతేచాలు. .....

శ్రీ టి. టి. కృష్ణమాచారి

న్యూఢిల్లీ జూన్ 11

కేంద్ర మంత్రి శ్రీటి-టి-కృష్ణమాచారి ప్లానింగ్ కమిషన్ సభ్యునిగా నియమింపబడినారు-

జంగ్లిచిత్ర రజతోత్సవం

హైదరాబాద్, జూన్ 11

సుశోధ్ ముఖర్జీ చిత్రం "జంగ్లీ" హైదరాబాద్ రిల్వాద్, సికింద్రాబాద్ అలంకారాలలో రజతోత్సవాన్ని జరుపుకున్న సందర్భంగా లేడీహైదరీక్లబ్‌లో యేర్పాటుచేయబడిన కార్యక్రమానికి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఈ చిత్రంలో నటించిన షమ్మీ కపూర్, సాయిరాబానూ, ప్రొడ్యూసర్-డైరెక్టర్ సుశోధ్ ముఖర్జీ, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమోద్ ముఖర్జీ, చిత్రానికి పాటలు వ్రాసిన కవి, ఇతర సాంకేతికబృందం హాజరైనారు. డి.వి. సయాల్ వీరందరికీ స్వాగతం పలికారు. గానకళా కేంద్రం వారు ప్రార్థనా గీతాల్ని పాడారు. ముఖ్యమంత్రి ప్రొడ్యూసరు దిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు టోర్నీఫీలపంచి పెట్టారు. వీరు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ జంగ్లి అంటే తాము ఏ ఆటవికతెగకు లేక అడవిమనుష్యులకు సంబంధించిన చిత్రమేమోనని అనుకున్నామని కాని ఇది ఉత్తమ సాంఘిక చిత్రమని ఆ తర్వాత తెలిసిందని ఇది ప్రజారంజకముగా ఉండబట్టే రజతోత్సవాన్ని చేసుకోగలిగిందని ఇట్టి ఉత్తమ చిత్రాలే విజ్ఞానాన్ని వినోదాన్ని యిచ్చేందుకు ప్రేక్షకులకు అవశ్యకమని చెప్పారు.

ఈచిత్రంలో నటించిన సాయిరాబాను, షమ్మీకపూర్, దీని ప్రొడ్యూసరు తదితరులు సంక్షిప్తముగా ప్రసంగించిన అనంతరం అహూతులకు విందు యివ్వబడింది. (స్వ వి)

—

రాకపోకలు

పునరాలోచింపబడిన పర్యటన కార్యక్రమం ప్రకారం విద్యామంత్రి శ్రీ వి.వి.జి. రాజు జూన్ 12వ తేదీ ఉదయం 9 గంటలకు విమానములో మద్రాసుకు బయలుదేరి వెడతారు. ఆయన తిరుపతి కూడా వెళ్ళి 15 వ తేదీ సాయంత్రం 6-05 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవ రెడ్డి జూన్ 18 వ తేదీ సాయంత్రము 8-35 గంటలకు విజయవాడకు బయలుదేరుతారు. ఆయన మద్రాసు, చిత్తూరు కూడా వెళ్ళి జూన్ 16 వ తేదీ సాయంత్రం 8-05 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

మరికొన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, జూన్ 11

ఆదిలాబాదు జిల్లా, లక్సెట్టిపేట తాలూకాలోని నుంచిర్యాల గ్రామములో 86 గృహ అవసరాలకు 88 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే ప్రతిపాదనను చీఫ్ ఇంజనీరు-విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు ఆమోదించి, దీని ఖర్చుకై రు 17670 లను మంజూరు చేశారు తూ॥హైదరాబాదుతాలూకాలోని చింతలకుంట, సాహెబునగర్ ఖుర్దుగ్రామంలో 6 వ్యవసాయ పనులకు ఒక పారిశ్రామిక సంస్థకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ప్రతిపాదనను కూడా చీఫ్ ఇంజనీరు ఆమోదించి దీని ఖర్చుకై రూ. 88 980 లను మంజూరు చేశారు.

పి. అండ్ టి.

డిపార్టుమెంటు

విశాఖపట్నంలోని డివిజనల్ ఇంజనీర్, తంతిశాఖవారు తునిలో ఉన్న తపాలా ఆఫీసు భవనమును కొని భూమి మట్టమునకు పడకొట్టి సదరు వస్తువులను ఆ ప్రాంతము నుండి శాశ్వతముగా తీసివేయుటకు సీల్డు టెండర్లు 30-6-1962 తేది వరకు అందునట్లు పంపవలసినదిగా కోరుచున్నారు. టెండర్ ఫారములు మరియు పూర్తి వివరములు పెట్టు ఒక టింటికి రు. 2/- చొప్పున చెల్లించిన పైవారి కార్యాలయమునుండి పొందగలరు.

DA-2194(8)/62

హెచ్చరిక

మా స్వంత దుకాణము "సన్‌రైజ్ ఎలక్ట్రిక్ వర్క్స్" G.E.C. కంపెనీ ఎదుట అదయనగర్ సికింద్రాబాద్ పేరట కొందరు దొంగ బిల్స్ సిద్ధము చేసి ఇతరులవద్ద ఆర్డర్లు తీసికొని మోసగించుచున్నారు. సదరు ఒకే దుకాణము తప్ప ఈ పేరుగల బ్రాంచీలు హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో లేవు. ఎవరైన అట్టి మోసపరులకు అడ్వాన్సుగాని, ఆర్డర్లుగాని ఇచ్చినమేము బిమ్మేదారికాదు. అవసరముగలవారు మా "సన్‌రైజ్ ఎలక్ట్రిక్ వర్క్స్"కే వచ్చి ఆర్డర్లు ఇవ్వగలరు.

ప్రొప్రయిటర్

జె. నారాయణ

ఫోన్ నెం: 73829

అదయనగర్ (ఘాన్సీమండి)

సికింద్రాబాద్.



అవి ఎట్లు చస్తయో చూడండి

బాంబె కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్.

Telephone: 34936 — Telegrams: 'Tutorial'

People's Tutorial College

(The Torch - Bearers in the field of Tutorial Education)

Gunfoundry Road, Hyderabad - (A. P.)

ANDHRA MATRIC RESULTS

Appeared: 136 — Passed: 77 — Results: 56.6%

Sl. No.	Name	Reg. No.
	FIRST CLASS	
1.	Mr. T. K. Kamal Kumar	3394
2.	,, S. Rajkumar	3396
3.	,, N. Venkatiah	5356
4.	,, Muhidullah Durrani	5394
5.	,, Ravi Samuel	5402
6.	,, P. Sreedharan	5409
7.	,, M. Mahmood Ali Khan	5443
	SECOND CLASS	
8.	Miss. Farida S. A. Khader	2145
9.	,, Rekha Devi	2149
10.	,, Vasanthi L. Girglani	2153
11.	,, T. Sree Devi	2358
12	,, Tripty Sen	2483
13.	Mr. Mohan Karan	3395
14.	,, Mehdi Ali Mirza	3429
15.	,, Md. Siraj Mohiuddin	5392
16.	,, B. R. Sampath Kumar	5407
17.	,, Mir Kasim Ali	5432
18.	,, Md. Rasiuddin Rafiq	5450
19.	,, D. Goverdhan Reddy	5485
20.	,, Mir Fareeduddin A. K.	5575
21.	,, Md. Mehdi Razvi	5580
22.	,, G. Rangachary	5755
	PASS CLASS	
23.	Miss. Ashima Roy C.	2062
24.	,, N. Rama Reddy	2142
25.	,, Manju Premchand	2147
26.	,, Romola Pothan	2150
27.	,, Firasath Kurshid A.	2155
28.	,, Zainab Atya Yazdan	2156
29.	,, Aruna Kabra	2163
30.	,, G. Radha Rani	2307
31.	,, B. Rajeshwari Mohan	2314
32.	,, B. Samyuktha Reddy	2337
33.	,, M. Vanitha	2391
34.	,, N. Vydehi Reddy	2409
35.	,, Fazilath Sharfuddin	2415
36.	Miss. Marie C. Caesar	2424
37.	,, Pramila Kapoor	2434
38.	,, Fatima Snltana	2454
39.	,, Raisa Effendi A.	2483
40.	Mr. Ali Ahmed	3303
41.	,, Hosang Rustumji	3308
42.	,, N. Krishna Murthy	3310
43.	,, Md. Naeedmuddin A.	3336
44.	,, Devendra Kumar K.	3394
45.	,, Umesh Chander	3396
46.	,, Razauddin Ahmed K.	3434
47.	,, Hyder Ali Lateef	3724
48.	,, Ram Chand	3739
49.	,, Syed Mahmood Q.	3834
50.	,, K. Lingappa	5339
51.	,, Earook Dinshaw M.	5370
52.	,, Habibullah Durrani	5372
53.	,, Moiz Sikora	5395
54.	,, Akbar Mohiuddin S.	5421
55.	,, Md. Mubasheeruddin	5446
56.	,, Shujath Ali Khan	5467
57.	,, Khaja Muneer Ahmed	5507
58.	,, Jameel Hashim	5554
59.	,, Mir Azmath Ali Khan	5557
60.	,, Mir Sadat Ali S.	5558
61.	,, Md. Arifuddin S.	5560
62.	,, Md. Basalath M. Khan	5561
63.	,, Mushtaq Ali Mirza	5564
64.	,, G. Abraham	5591
65.	,, K. Kanaka Rao	5654
66.	,, G. Krishna Murthy	5659
67.	,, C. Sudarshan Rao	5790
68.	,, B. Yadgir Rao	5821
69.	,, V. P. Govindan Kutti	5854
70.	,, Hridya Raj	5860
71.	,, Mir Muzafar Ali K.	5884
72.	,, Omkar Prashad	5907
73.	,, J. Purshotham	5911
74.	,, Randolph A. Fruvali	5921
75.	,, Sutinder Singh	5948
76.	,, Syed Abdul Hasan J.	6116
77.	Miss. T. Mahalakshmidevi A.	7031

Fresh Classes Commence on 11-6-62.
Separate Classes for Ladies from 14-6-62.
Postal Tuition and Affiliation a Speciality.
Media Provided. English, Telugu, Urdu and Hindi.

"Join with confidence the biggest, the most reputed; reliable and renowned institution of Andhra Pradesh.

Mrs. Grace George, B.Sc., B.T., Dip.Ed, M.A. (London) [Director of Studies]

Ali Mohd. Alladin. M. A. [Edln] [Principal]